www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 15   సంచిక : 119   శనివారం, జనవరి 24, 2026 ,   పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# వ్యవసాయం ఓ విజ్ఞానం

## జై కిసాన్‌కు తోడు..జై విజ్ఞాన్..జై అనుసంధాన్

### గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపు

### సూర్యాపేటలో పలు కార్యక్రమాలకు హాజరు



**సూర్యాపేట,జనవరి 23 :** 'వ్యవసాయం ఒక విజ్ఞానమని' ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ ,జై అనుసంధాన్ గా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం, మట్టపల్లి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు,అధికారులు గవర్నర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనం ఇచ్చి ప్రసాదం అందజేశారు.దేవాలయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ని సందర్శించి లబ్దిదారులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆ తర్వాత వేదిక వద్ద హుజూర్‌నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద 100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేశారు .అంతేగాక కోదాడ సమీపంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన చేయడమే కాక, మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న యాత్రికా సదన్, నూతన కిచెన్ షెడ్ కు, మరో కోటి రూపాయల వ్యయంతో నిర్మించే డార్మెటరీ బిల్డింగులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో

మిగతా2లో...



## తిరువనంతపురం-చర్లపల్లి మధ్య అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం

**తిరువనంతపురం:జనవరి 23:**

మూడు అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు ఓ ప్యాసింజెర్ రైలును ఇవాళ ప్రధాని మోదీ ప్రారంభించారు. తిరువనంతపురంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఆ రైళ్లను స్టార్ట్ చేశారు. ఈ నేపథ్యంలో తిరువనంతపురం నుంచి చర్లపల్లి వరకు వచ్చే అమృత్ భారత్ రైలును కూడా ప్రారంభించారు. దీనితో పాటు నాగర్‌కోయిల్-మంగుళూరు, తిరువనంతపురం-తాంబరం మధ్య కొత్త అమృత్‌భారత్ రైళ్లు నడవనున్నాయి. త్రిసూరు నుంచి గురువాయూర్ మధ్య నడిచే ప్యాసింజెర్ రైలును కూడా ప్రారంభించారు. ఈ రైళ్ల ద్వారా కేరళ, తమిళనాడు, కర్నాటక, తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి.చర్లపల్లి నుంచి అమృత్‌భారత్ రైలు ప్రతి మంగళవారం ఉదయం 7.15 నిమిషాలకు బయలుదేరుతుంది. ఆ రైలు బుధవారం మధ్యాహ్నం 12.45 నిమిషాలకు తిరువనంతపురం చేరుకుంటుంది. ఇక తిరువనంతపురం నుంచి ప్రతి బుధవారం సాయంత్రం 5.30 నిమిషాలకు రైలు బయలుదేరుతుంది. గురువారం రాత్రి 11.30 నిమిషాలకు ఆ రైలు చర్లపల్లి చేరుకుంటుంది.

## మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయం

- రూ.3 కోట్ల 70 లక్షల నిధుల విడుదల
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో మంజూరు



**న్యూఢిల్లీ,జనవరి 23 :** ఎట్టకేలకు మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయాన్ని అందించింది. కేంద్ర ప్రభుత్వం రూ.3 కోట్ల 70 లక్షల నిధులను విడుదల చేసింది. గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం జాతరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చొరవతో ఈ నిధులను విడుదల చేసింది. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా నిధులు మంజూరు చేశాయి. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే మేడారం జాతరకు దేశ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు తరలివస్తుండటంతో.. భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నిధులను విడుదల చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 'గిరిజన సర్క్యూట్' పథకం కింద ఇప్పటికే మేడారం పరిసర

మిగతా2లో...



## టీవీ సీరియల్‌లా సాగుతున్న సిట్ విచారణ

### ఫోన్ ట్యాపింగ్ దొంగలను పట్టుకోని ప్రభుత్వం

### కెసిఆర్ కుటుంబం ఎందరి జీవితాలనో నాశనం చేసింది

### కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపణలు

**కరీంనగర్,జనవరి 23 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ సీరియల్‌లా కొనసాగుతోందని కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. దొంగే దొంగ అన్నట్లు కేటీఆర్ వ్యవహారం ఉందన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ మాట్లాడారు. సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలాడు తోందని విమర్శించారు. కేటీఆర్ సిరిసిల్ల

మిగతా2లో...

## తెలుగు మాట్లాడితేనే ఉద్యోగం నిబంధన రావాలి

### మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు




**గుంటూరు,జనవరి 23 :** తెలుగులో మాట్లాడితేనే ప్రభుత్వ ఉద్యోగం అనే ఉత్తర్వులు తీసుకురావాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. అప్పుడే అందరూ మాతృభాషను గౌరవిస్తారని చెప్పారు. ప్రభుత్వం విద్య, వైద్యం ఉచితంగా అందించాలన్నారు. శుక్రవారం మంగళగిరిలో పర్యటించిన ఆయన.. మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్‌తో కలిసి ఎన్నారై ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్‌ను ప్రారంభించారు.

మిగతా2లో...

## కల్తీ నెయ్యి కేసులో సిట్ ఛార్జ్‌షీట్ దాఖలు

### మొత్తం 36మంది నిందితుల పేర్లు నమోదు

### నిందితుల్లో 12మంది టిటిడి ఉద్యోగులు



2లో

## చట్టప్రకారమే ట్యాపింగ్ విచారణ

- ఆధారాలు, రికార్డుల ఆధారంగా కెటిఆర్ విచారణ
- సిట్ చీఫ్ సజ్జనార్ వెల్లడి



2లో

## ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్

### సృజన్ బాగోతంతో సిట్ నోటీసులు

### రెండేళ్లయినా లీకుల వ్యావహారమేనా

### కోల్ స్కామ్‌తో కాంగ్రెస్ పతనం ఖాయం

### మీడియా సమావేశంలో హరీష్ రావు విమర్శలు



2లో

## సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చా...

### లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు

### లీకులను ఎవ్వరూ నమ్మకండన్న కెటిఆర్



**హైదరాబాద్,జనవరి 23 :** లీకులను ఎవ రూ నమ్మొద్దు..ఇది లీకు వీరుల ప్రభుత్వమని కెటిఆర్ ఎద్దేవా చేశారు.లీకులపై ఆధారపడి ప్రభుత్వం నడిపిస్తు న్నారని సెటైర్లు గుప్పించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల

మిగతా2లో...

శనివారం,
జనవరి 24, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# వ్యవసాయం ఓ విజ్ఞానం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ వసంత పంచమి రోజున పవిత్ర కృష్ణానది తీరాన ఉన్న మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడం సంతోషమని అన్నారు. అలాగే రైతులకు ఉపయోగపడే వ్యవసాయ కళాశాలకు, విద్యార్థులకు ఉపయోగపడే నవోదయ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. 'వ్యవసాయం ఒక విజ్ఞానమని', ఇంతకు పూర్వం దేశంలో జై జవాన్, జై కిసాన్, నినాదం ఉండేదని, ఆ తర్వాత జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం వచ్చిందని,ప్రస్తుతం ఇది జై జవాన్ ,జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ గా మారిందని తెలిపారు. గంగ ,యమునా, సరస్వతి లాగే కృష్ణ, గోదావరి, కావేరి నదులు ఉండడం, మట్టపల్లిలో స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున వ్యవసాయం సాగు చేయడం, ప్రత్యేకించి పామాయిల్ పెంపకం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ రైతులకు రెండు కోట్ల 47 లక్షల రూపాయల విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాల ప్రోసీడింగ్స్ ను అందజేశారు. అంతేకాక స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద 504 కోట్లు, ఆదాయ వనరుల ను పెంపొందించేందుకు మరో 89 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండించని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వరి ధాన్యాన్ని పండిస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా 85శాతం మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. కృష్ణ ,గోదావరి జిల్లాలో ఒక చుక్క నీటిని కూడా వదులుకోమని, కృష్ణ,గోదావరి జలాల హక్కులు కాపాడుకునేందుకు ఏ పోరాటైనకైనా సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. హుజూర్నగర్, కోదాడ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే తన లక్ష్యమన్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా 150 కోట్ల రూపాయలతో వ్యవసాయ కళాశాల, 50 కోట్ల రూపాయలతో కోదాడ సమీపంలో జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషమని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఐటీ ,ఏఐ కన్నా వ్యవసాయ రంగమే ముందుంటుందని, సాఫ్ట్ వెర్, ఐటి సెక్టార్ ల నుండి వచ్చి వ్యవసాయ రంగంలో పనిచేసే రోజులు వస్తాయని అన్నారు. తెలంగాణ దేశానికే వరి అందించే ఏకైక రాష్ట్రం గా మారిందని, వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి జిల్లాలలో వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలలో వ్యవసాయ కళాశాలలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రెండు కోట్ల 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి తెలంగాణ రైతులు దేశంలోనే ముందున్నారని, అలాగే ఇతర పంటల విషయంలో సైతం రాష్ట్ర రైతులు ముందు నిలుస్తున్నారని, ప్రత్యేకించి ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం పామాయిల్ పంటలో దేశంలో ప్రథమ స్థానంలో నిలుస్తుందని, ప్రస్తుతం 10 లక్షల ఎకరాలలో పామాయిల్ తోటలు పండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నబియ్యాన్ని సాగు చేయడంతో పాటు, పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్న ఘనత తమదేనన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి ,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అల్తాఫ్ జానయ్య, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడారు. మ్మెల్సీ శంకర్ నాయక్ వందన సమర్పణ చేయగా, పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూర్ జయవీర్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# టీవీ సీరియల్‌లా సాగుతున్న సిట్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రంగా అక్రమంగా ఫోన్లు ట్యాప్ చేయించారు. ఆయన చేసిన దారుణాలతో కొన్ని కుటుంబాలు మునిగాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి అరెస్టులు జరగవు. కేసీఆర్ కుటుంబసభ్యులను అరెస్ట్ చేసే ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదని తేలిపోయింద న్నారు. దేశభద్రత కోసం జరిగే ట్యాపింగ్‌కు..తెలంగాణలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధమే లేదు. మావోయిస్టుల పేరుతో హీరోయిన్లు, వ్యాపారులు, రాజకీయ నేతలు, జడ్జీల ఫోన్లు ట్యాప్ చేశారు. సిట్‌లో మంచి అధికారులు ఉన్నారు.. కానీ ప్రభుత్వం వారికి స్వేచ్ఛను ఇవ్వడం లేదన్నారు. ఈ కేసులో ఒక్క రాజకీయ నేతనైనా అరెస్ట్ చేశారా అని ప్రశ్నించారు. మా ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే కేసీఆర్ కుటుంబ సభ్యులపై చర్యలు చేపట్టేవాళ్లం. తప్పు చేసిన నేతలు, అధికారులను అరెస్ట్ చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో చాలా మంది పారాశ్రామిక వేత్తలను బెదిరించి కోట్లు వసూలు చేశారని ఆరోపించారు. సినిమా హీరోయిన్ల ఫోన్లను ట్యాప్ చేసి లాభపడ్డారని ఆరోపించారు. స్వయంగా తన ఫోన్ ట్యాప్ అయిందని సీఎం,పలువురు మంత్రులే చెప్పారన్నారు.. జడ్జిల ఫోన్లు, ప్రతిపక్ష నేతల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారని బండి సంజయ్ చెప్పారు. కేసీఆర్ కుటుంబమే ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడిందన్నారు బండి సంజయ్. ఎలక్టోర్ బాండ్ల పేరుతో బీఆర్ఎస్ కోట్లు వసూలు చేసిందన్నారు. ఎంత మంది ఆస్తులను జప్తు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ పోలీస్ అధికారి ప్రభాకర్ రావును కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఇంత హడావుడి చేస్తున్న సిట్ ఏం సాధించిందని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఒక్క రాజకీయ నేతను అరెస్ట్ చేయలేదన్నారు. కాంగ్రెస్ కొండను తవ్వి ఎలుకను పట్టుకోలేకపోతుందన్నారు. ఫోన్ ట్యాపింగ్ తో వేల కోట్ల రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు. సిట్ విచారణ పేరుతో ప్రభుత్వం టైం పాస్ చేస్తుందన్నారు బండి సంజయ్ . స్వయంగా కేసీఆర్ కూతురే ఫోన్ ట్యాప్ అయిందని చెప్పిందన్నారు. కేసీఆర్ భయానికి యాచకులు కూడా వాట్సప్ కాల్స్ మాట్లాడుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే ఫోన్ ట్యాపింగ్ పై కంప్లైంట్ చేశానని బండి సంజయ్. తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏర్పాటు చేసిన సిట్ లో ఆఫీసర్లు నిజాయితీ పరులని.. వారికి స్వేచ్ఛనివ్వాలన్నారు బండి సంజయ్. అవినీతి ఆరోపణలను డైవర్ట్ చేయడానికి హడావిడి చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము రేవంత్ సర్కార్ కు లేదన్నారు బండి సంజయ్. ఏఐసీసీ ఆఫీస్ కు ..ఫాంహౌస్ కు డీల్ కుదరడం లేదని అందుకే కేసును సాగదీస్తున్నారని చెప్పారు. అన్ని ఆధారాలుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తప్పు చేసిన పోలీసులు, అధికారులపై చర్యలు తీసుకుంటేనే ప్రజలకు నమ్మకం కల్గుతుందన్నారు బండి సంజయ్.

# చట్టప్రకారమే ట్యాపింగ్ విచారణ

**హైదరాబాద్,జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):**

మాజీ మంత్రి కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు శుక్రవారం హాజరైన అనంతరం సిట్ చీఫ్ సజ్జనార్ స్పందించారు. ఆధారాలు, రికార్డులు ముందుంచి కేటీఆర్‌ను విచారణ జరిపామని స్పష్టం చేశారు. సాక్ష్యులను ప్రభావితం చేయొద్దని చెప్పామని తెలిపారు. అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తామని చెప్పామని ప్రస్తావించారు. కేటీఆర్‌ను ఒంటరిగానే విచారించామని సజ్జనార్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేవలం భద్రతా కారణాల దృష్ట్యా మాత్రమే జరిగిందని వివరించారు. ఇందులో ఎలాంటి చట్టవ్యతిరేకత లేదని కొన్ని మీడియా వర్గాలు, వ్యక్తులు నిరాధారమైన, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వెల్లడించారు. దర్యాప్తు సంస్థకు ఇలాంటి తప్పుడు కథనాలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ దర్యాప్తు పూర్తిగా చట్టప్రకారం, నిష్పక్షపాతంగా, వృత్తిపరమైన ప్రమాణాలతో జరుగుతోందనిపేర్కొన్నారు. రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, న్యాయమూర్తులు, ప్రముఖులతో సహా వేలాది మంది పౌరుల ఫోన్లను అనధికారికంగా, చట్టవిరుద్ధంగా ఇంటర్‌సెప్షన్ (ట్యాపింగ్), నిఘా పెట్టారనే ఆరోపణలపై తాము విచారణ చేస్తున్నామని సజ్జనార్ స్పష్టం చేశారు.

# ప్రయాణం కన్నా..ప్రాణం ముఖ్యం

**కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకోవాలి**

**జాగ్రత్తగా వాహనాలు నడపాలి**

**సైబరాబాద్ సిపి ఆధ్వర్యంలో హెల్మెట్లు పంపిణీ**

**హైదరాబాద్,జనవరి 23** :మానవ ప్రాణం అమూల్యమైనదని, ప్రతీఒక్కరూ తమ ప్రాణాలతో పాటు తమపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ అన్నారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు కూకట్ పల్లి రంగధాముని/ ఐడీఎల్ చెరువు వద్ద సైబరాబాద్ సీపీ సిబ్బందితో కలిసి హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులను సీపీ అభినందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. 'స్టార్ట్ ఎర్లీ ? గో స్లోలీ రీచ్ సేఫ్లీ' అనే నినాదాన్ని అందరూ ఆచరించాలన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు అనేక కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని ఈ ప్రమాదాలు తగ్గించడమే 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో.. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతీఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలన్నారు.



సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో జనవరి 13 నుంచి 23 వరకూ 'అరైవ్ అలైవ్' కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాలను వివిధ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, గేటెడ్ కమ్యూనిటీలు, ఇతర ప్రాంతాల్లో ప్రజలందరినీ భాగస్వాములుగా చేసుకుంటూ నిర్వహించారు. సాధారణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కొండపూర్ ఆర్టీఓ ఆఫీసులో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్, మాట్లాడుతూ.. మానవ తప్పిదాల వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, రాంగ్ రూట్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం, వేగ పరిమితులు పాటించడం వంటి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. బాలానగర్‌లో హెచ్ఏఎల్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన 'అరైవ్ అలైవ్'లో భాగంగా కూకట్ పల్లి డీసీపీ రితీరాజ్, ఐపీఎస్., మాట్లాడుతూ.. మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్య చర్యలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరాలన్నదే' మా లక్ష్యమన్నారు. మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ముఖ్య ఉద్దేశమన్నారు. ఓవర్ స్పీడింగ్ ప్రమాదకరమన్నారు. 20 కిలోమీటర్ల స్పీడ్ లిమిట్ ఉన్న దగ్గర 40 కిలోమీటర్ల స్పీడ్, 40 ఉన్న చోట 60 కిలోమీటర్ల వేగం, 100 కిలోమీటర్ల స్పీడ్ వెళ్లడం ప్రమాదాలకు కారణమన్నారు. కూకట్పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో భాగంగా విలేకరుల సమావేశంలో ట్రాఫిక్ డీసీపీ ఎ రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు మన కోసమే ఉన్నాయని, రోడ్డుపైకి వచ్చాక కుటుంబాన్ని గుర్తు చేసుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ నెమ్మదిగా వెళ్లాలన్నారు. అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా కాలేజీలు, ఆటో ట్యాక్సీ డ్రైవర్లకు, ప్రజలకు కూడళ్ల వద్ద ట్రాఫిక్ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు.

# మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద గతంలో సుమారు రూ.80 కోట్ల వ్యయంతో ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు కల్పించారు. రోడ్లు, వసతి సౌకర్యాలు, పర్యాటక సమాచార కేంద్రాలు, ఇతర సదుపాయాలు కల్పించడంతో ఈ ప్రాంతాలకు పర్యాటక ఆకర్షణ మరింత పెరిగింది. సమ్మక్క – సారలమ్మల జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతర గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి జాతరతో భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం నిరంతరంగా సహకారం అందించడం గిరిజన సంస్కృతి పరిరక్షణకు తోడ్పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా పొందిన రామప్ప దేవాలయం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.140 కోట్లను వెచ్చిస్తోంది. రామప్ప ఆలయం, మేడారం జాతర, పరిసర అటవీ ప్రాంతాలు అన్నింటినీ కలిపి తెలంగాణ గిరిజన, ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రత్యేక గుర్తింపునిచ్చేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అమ్మవార్లకు బంగారం(బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి, పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు మేడారం జాతరకు తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో భక్తుల రవాణా సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే శాఖ జాతర జరిగే నాలుగు రోజుల పాటు 30 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈ రైళ్ల ద్వారా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి భక్తులు సులభంగా మేడారం చేరుకునేలా ఏర్పాటు చేశారు.

# తెలుగు మాట్లాడితేనే ఉద్యోగం నిబంధన రావాలి

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం నూతన భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. తెలుగు భాష కోసం కృషి చేసిన వారిని కొనియాడారు.రామోజీరావు ఈనాడు పత్రిక ద్వారా తెలుగు భాష కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. అందుకోసం ఆయన రెండు నిఘంటువులను రూపొందించినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో సాంకేతిక విద్యను మాతృభాషలో అందిస్తారని చెప్పారు. అంతేకాదు వైద్యులు రోగులతో ఆప్యాయంగా మాట్లాడాలన్నారు. వారికి సమయం కేటాయించి అవసరమైతేనే స్కానింగ్, ఇతర పరీక్షలు చేయాలని సూచించారు. తన తల్లి కోరిక మేరకు తాను న్యాయవాది అయినట్లు ఈ సందర్భంగా చెప్పారు. పీపీపీ విధానంలో ఎలాంటి తప్పులు లేవని,. ఇది చాలా మంచి పద్ధతి అని మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. ఇందులో ఎలాంటి లోపాలు లేవన్నారు. ప్రైవేటు వైద్య కళాశాలలు వస్తేనే ఎక్కువ మంది వైద్యులు అందుబాటులోకి వస్తారని చెప్పారు.

# సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చా...

(మొదటి పేజీ తరువాయి)

తారక రామారావును సిట్ అధికారులు శుక్రవారం విచారణ జరిపారు. ఈ కేసులో కేటీఆర్‌ను అధికారులు పలు ప్రశ్నలు అడిగారు. కేటీఆర్‌ను సుమారుగా 7 గంటలకు పైగా ప్రశ్నించారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్న తర్వాత మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానని తెలిపారు. ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలి టిక్స్ చేస్తున్నారని ఆగ్రహించారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. లీకులతో తమకు సంబంధం లేదని అధికారులు చెబుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ప్రస్తావించారు. కొంతమంది హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేసి.. బెదిరించామని బయట ప్రచారం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇది వాస్తవమా? కాదా? అని సిట్‌ను తాను అడిగానని తెలిపారు. ఆ వార్తలు అవాస్తవమని అధికారులు చెప్పారని స్పష్టం చేశారు. అవాస్తవాలు ప్రచారం చేసే వారిపై చర్యలేవీ అని తాను ప్రశ్నించానని అన్నారు. ఇప్పుడు తమ ఫోన్లు ట్యాప్ కావటం లేదా అని అధికారులను నిలదీశానని తెలిపారు. తన ప్రశ్నలకు సిట్ అధికారులు నీళ్లు నమిలారని విమర్శించారు. అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడిగి వేధించారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో వేధించడం తప్ప.. వీళ్లు చేసేదేమీ లేదని ఎద్దేవా చేశారు. సింగరేణి టెండర్లలో దొంగలు దొరికారని ఆరోపణలు చేశారు.పారిశ్రామికవేత్తకు గన్ పెడితే సిట్ ఎందుకు వేయరు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం రేవంత్‌రెడ్డి తన మంత్రుల, సన్నిహితుల దోపిడీపై సిట్ వేయరా,,? అని నిలదీశారు. న్యాయం, ధర్మం అందరికీ ఒకేలా ఉండాలని చెప్పుకొచ్చారు. సెలక్టివ్‌గా లీకులు ఇచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తనను ఎవరితోనూ కలిపి అధికారులు విచారించలేదని చెప్పుకొచ్చారు. తాను తప్ప మరేరావు లేరని తెలిపారు. తనను విచారణకు మళ్లీ పిలుస్తామని అధికారులు అన్నారని... బాధ్యత గల ప్రతిపక్షంగా ఏ విచారణకైనా సహకరిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్

**హైదరాబాద్,జనవరి 23 :** సీఎం రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్ అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సెటైర్లు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు శుక్రవారం మీడియాతో మాట్లాడారు. నాడు కోల్ స్కాం యూపీఏ ప్రభుత్వ పతనానికి కారణమైందని ప్రస్తావించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి కోల్ స్కాం నాందిగా మారిందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి బామ్మర్ది బాగోతం బయటపెట్టినందుకే నోటీసులు పంపించారని చెప్పుకొచ్చారు. కోల్ స్కాంపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉడత బెదిరింపులకు భయపడేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు.

# కల్తీ నెయ్యి కేసులో సిట్ ఛార్జ్‌షీట్ దాఖలు

**అమరావతి,జనవరి 23 :**తిరుమల శ్రీవారి ప్రసాదమైన లడ్డూ తయారీలో ఉపయోగించిన కల్తీ నెయ్యి కేసులో సీబీఐ ఆధ్వర్యంలోని స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్తుది ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. ఈ కేసులో 2019 నుంచి 2024 వరకు జరిగిన అవినీతి, కల్తీపై దర్యాప్తు చేపట్టిన సిట్.. మొత్తం 36 మందిని నిందితులుగా చేర్చింది. వీరిలో 12 మంది తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ఉద్యోగులూ ఉన్నారు. టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న కూడా ఉన్నారు. ఇంకా 11 మంది టీటీడీ ఉద్యోగులను నిందితులుగా చేర్చడానికి టీటీడీ ఉన్నతాధికారులు అనుమతి ఇచ్చారు. ఎవరెవరికి ఎంత కమిషన్లు వెళ్లాయనే సమాచారంతో పాటు లావాదేవీల వివరాలనూ సిట్ సేకరించినట్టు తెలుస్తోంది. నిబంధనలు మార్చడం వెనుక ఎవరున్నారనే అంశాలపైనా ఛార్జ్‌షీట్‌లో సిట్ పేర్కొన్నట్టు సమాచారం.దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం.. 2019 నుంచి 2024 వరకు లడ్డూ తయారీకి రూ.235 కోట్ల విలువైన 60 లక్షల కిలోల కల్తీ నెయ్యిని ఉపయోగించారని సిట్.. నిగ్గు తేల్చినట్టు ప్రచారం జరుగుతోంది. నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ తమిళనాడులోని ఏఆర్ డెయిరీకి ఇచ్చినప్పటికీ, సబ్ కాంట్రాక్ట్ తీసుకున్న ఉత్తరాఖండ్‌కు చెందిన భోలేబాబా డెయిరీ కీలక పాత్ర పోషించిందని సిట్ తన దర్యాప్తులో వెల్లడించింది. భోలేబాబా డెయిరీ యజమానులు కీలక సూత్రధారులుగా వ్యవహరించినట్లు సిట్ నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం.భోలేబాబా డెయిరీలో అసలు పాలు, నెయ్యి ఉత్పత్తి లేకపోయినా.. టీటీడీ అధికారులు నెయ్యి నాణ్యత బాగుందని నివేదికలు ఇచ్చారని.. తిరుమలకు వచ్చిన ట్యాంకర్లలో నెయ్యి నాణ్యతను సరిగా పరీక్షించలేదని సిట్ తేల్చింది.

పీపుల్స్ న్యూస్ దినపత్రిక
శనివారం, జనవరి 24, 2026


## మేడారం మెస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ సుధీర్, రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్





**ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 23(పీపుల్స్ న్యూస్)**మేడారంలో గత 15 రోజులుగా బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు సిబ్బందికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నటువంటి అధికారులు సిబ్బందిని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్ అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బందోబస్తు కోసం వచ్చేటువంటి పోలీసులకు మంచి వసతి, భోజనం సదుపాయాలు కల్పించడం మన బాధ్యత అని అన్నారు. అలా చేయగలిగినప్పుడే అధికారులు సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహిస్తారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత 15 రోజులుగా మేడారం జాతర బందోబస్తు విధుల కోసం వచ్చినటువంటి అధికారులు సిబ్బందికి మంచి భోజన సదుపాయాలు ఏర్పాటు చేసినటువంటి అధికారులు సిబ్బందిని ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించి అభినందించారు.ఇట్టి కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏ ఎస్ పి మనన్ బట్, ఐపీఎస్, ములుగు డీఎస్పీ రవీందర్, పస్ర సిఐ దయాకర్, మేడారం ఎస్ హెచ్ ఓ కమలాకర్ పాల్గొన్నారు

## మేడారం జాతర రహదారి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ





**భూపాల పల్లి జిల్లా ప్రతినిధి జనవరి 23 (పీపుల్స్ న్యూస్)**మేడారం జాతర సందర్భంగా భక్తుల రాకపోకల సౌలభ్యం భద్రతను దృష్టిలో ఉంచుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ నార్లాపూర్ నుండి భూపాలపల్లి నార్లపూర్ నుండి కాల్వపెల్లి మీదుగా కాటారం వరకు ఎగ్జిట్ మార్గాన్ని పరిశీలించారు.జాతర నుంచి తిరిగి వచ్చే వాహనాలు సాఫీగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రయాణించేలా రహదారి పరిస్థితులను పరిశీలించి, అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అదేవిధంగా, జాతర విధుల్లో పాల్గొనే పోలీస్ సిబ్బందికి మెస్ సౌకర్యాలు, నివాస ఏర్పాట్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమర్థవంతంగా ఉండేలా చూడాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మేడారం నుంచి నార్లాపూర్ మీదుగా భూపాలపల్లి వచ్చే మార్గంలో మూల మలుపులు అధికంగా ఉన్నందున వాహనదారులు అత్యంత జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. మూల మలుపుల వద్ద వాహనదారులకు ముందుగా హెచ్చరికలు అందించేలా అవసరమైన ఇండికేషన్ బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అలాగే జాతర సమయంలో పశువులను, రోడ్లపైకి రాకుండా చూడాలని వాటివల్ల రోడ్డు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున వాటిని రాకుండా చూడాలని ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.జాతర సందర్భంగా రహదారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ప్రమాదాల నివారణకు భక్తులు వాహనదారులు పోలీస్ సిబ్బందికి సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

## మేడారం మెస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ సుధీర్, రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్





**ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 23 (పీపుల్స్ న్యూస్)**మేడారంలో గత 15 రోజులుగా బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు సిబ్బందికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నటువంటి అధికారులు సిబ్బందిని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్ అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బందోబస్తు కోసం వచ్చేటువంటి పోలీసులకు మంచి వసతి, భోజనం సదుపాయాలు కల్పించడం మన బాధ్యత అని అన్నారు. అలా చేయగలిగినప్పుడే అధికారులు సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహిస్తారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత 15 రోజులుగా మేడారం జాతర బందోబస్తు విధుల కోసం వచ్చినటువంటి అధికారులు సిబ్బందికి మంచి భోజన సదుపాయాలు ఏర్పాటు చేసినటువంటి అధికారులు సిబ్బందిని ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించి అభినందించారు.ఇట్టి కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏ ఎస్ పి మనన్ బట్, ఐపీఎస్, ములుగు డీఎస్పీ రవీందర్, పస్ర సిఐ దయాకర్, మేడారం ఎస్ హెచ్ ఓ కమలాకర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మంత్రి తనయుడి ఆర్థిక సాయం



**వెంకటాపూర్ ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 23 (పీపుల్స్ న్యూస్)** వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామానికి చెందిన త్రికోవేల నారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, ఈ విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క తనయుడు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సూర్య శుక్రవారం జవహర్ నగర్ గ్రామానికి చేరుకొని బాధ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా నారాయణ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకోవడంతో పాటు ఆర్థిక సాయం అందజేశారు. నారాయణ కుటుంబానికి అండగా ఉంటామని సూర్య ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సూర్య తో పాటు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు-మారం.సుమన్ రెడ్డి,మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు-రుద్రారపు.మమత, మండల యూత్ ఉపాధ్యక్షులు-కాసర్ల.రాజు,గ్రామ సర్పంచ్-భానోత్ జెల్ సింగ్,ఉప సర్పంచ్-తిరుపతి. కృష్ణ,గ్రామ అధ్యక్షుడు-సరసాని.రవీందర్ రెడ్డి,జిల్లా యూత్ నాయకులు-తిరుపతి (మొండయ్య),అప్పిడి.మహిపాల్‌రెడ్డి,మేకల.రాజేష్,సందీప్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# "మేడారం దారిలో చూడ చక్కని అందాలు.. మీరు చూసేయండి!



వరంగల్ భద్రకాళి టెంపుల్





లక్నవరం సరస్సు

రామప్పు టెంపుల్





వరంగల్ భద్రకాళి టెంపుల్

**మేడారం వస్తున్నారా.. ఐతే పనిలోపనిగా ఆ దారిలో ఉండే చూడచక్కని అందాలు దర్శనీయ స్థలాలను కూడా చూసేయండి మరి.**

**ములుగు జిల్లా ప్రతినిధి జనవరి,23 (పీపుల్స్ న్యూస్):**ములుగు మంగపేట మేడారం వస్తున్నారా.. ఐతే పనిలోపనిగా ఆ దారిలో ఉండే చూడచక్కని అందాలు దర్శనీయ స్థలాలను కూడా చూసేయండి మరి. మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కనువిందు చేసే వరంగల్? భద్రకాళీ అమ్మ వారి ఆలయం, అక్కడే వేయి స్తంభాల గుడి, ఆ పక్కనే ఖిలా వరంగల్ చూసేందుకు ప్లాన్ చేసుకోండి. అక్కడ నుండి మేడారం దారిలో రామప్ప, లక్నవరం సరస్సులోని వేలాడే వంతెన, తాడ్వాయి అడవుల్లోని వైల్డ్ లైఫ్ సాంచరీ ట్రెక్కింగ్, బ్లాక్ బెర్రీ ఐలాండ్ అందాలను చూసి తరించి మేడారం చేరుకోవచ్చు తిరుగు ప్రయాణంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం కోటగుళ్లు, పాండవుల గుట్టలు, మంగపేట మండలం నుండైతే మల్లూరు హేమాచల శ్రీలక్ష్మీనృసింహాస్వామి టెంపుల్ సందర్శించుకోవచ్చు. 3 రోజుల మేడారం మహా జాతరకు వచ్చే భక్తులు వీటిని దృష్టిలో పెట్టుకుని తమ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలని'దిశ' ప్రత్యేకంగా భక్తులకు అందిస్తున్న టూర్ ప్లాన్.

## ఆసుపత్రి కి వచ్చే పేద మధ్యతరగతి రోగల పట్ల సిబ్బంది ప్రేమతో, ఆప్యాయతతో ప్రవర్తిచాలి...

**రాష్ట్ర వ్యవసాయ, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు**






**ఖమ్మం/ జనవరి23/(పీపుల్స్ న్యూస్)**విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించిందని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.మంత్రివర్యులు, శుక్రవారం ఖమ్మం 4వ డివిజన్ బాలాజీ నగర్ లో 2 కోట్ల 43 లక్షలతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నూతన భవనాన్ని, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ప్రారంభించారు.మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రోగాలతో అనేక ఇబ్బందులతో ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలతో సిబ్బంది ప్రేమ ఆప్యాయతలతో ప్రవర్తించాలని, మన ప్రవర్తనతో రోగి సగం బాధ నయం అవుతుందని అన్నారు. ఆసుపత్రి పరిసరాలలో పచ్చని మొక్కలు పెంచాలని, ఆసుపత్రి ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వైద్య శాఖకు ప్రభుత్వం కేటాయించిన నిధులతో పాటు అవసరమైన మేర కలెక్టర్, కమీషనర్ నుంచి నిధులు తీసుకొని ఆసుపత్రి చుట్టు పక్కల పరిశుభ్రత, పారిశుధ్యం పాటించాలని అన్నారు. ఆసుపత్రి అవసరాలకు అవసరమైతే ప్రజా ప్రతినిధులు, మంత్రుల నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని మంత్రి తెలిపారు.జిల్లాలో అందుబాటులో ఉన్న సిబ్బంది ప్రస్తుతం అర్బన్ హెల్త్ సెంటర్ నందు వైద్య సేవలు కోసం కేటాయించాలని, అవసరమైన నూతన పోస్టులు మంజూరు నిమిత్తం ప్రతిపాదనలు పంపితే సంబంధిత వాటిపై చర్చించి మంజూరు చేయిస్తానని అన్నారు.మంచి విద్య, వైద్య అవకాశాలతో ఖమ్మం ప్రశాంత నగరంగా అభివృద్ధి చెందాలని , విద్య, వైద్య రంగాలను రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందని అన్నారు. 2 వేల 200 ఇందిరమ్మ ఇళ్లను ఖమ్మం నగరంలో అర్హులైన పేదలకు ఇచ్చామని త్వరలో మరో 2 వేల 500 ఇండ్లు మంజూరుకి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు ప్రభుత్వానికి వీలైనంత వరకు పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తుందని అన్నారు. 13 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ప్రభుత్వం నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తుందని, పేదలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ అందిస్తున్నామని అన్నారు.గతంలో తాన మంత్రిగా ఉన్నప్పుడు 6000 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేశానని, వాటిలో పెండింగ్ నిర్మాణాలను కూడా పూర్తి చేసి, రోడ్డు విస్తరణ, ఇతర అభివృద్ధి కార్యక్రమాలలో నిర్వాసితుల పేదలకు కేటాయించేలా చర్యలు చేపట్టామని అన్నారు.ఖమ్మంలోనే మార్కెట్ వద్ద రోడ్డుపై నివసిస్తున్న 28 పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించి రోడ్డు విస్తరణ చేశామని మంత్రి తెలిపారు. రోడ్డు విస్తరణలో ఎక్కడైనా భవనాలు కోల్పోతే వారికి పది రెట్లు పరిహారం అందిస్తామని అన్నారు. ప్రభుత్వ ఖాళీ స్థలాలలో గుడిసెలు వేద్దామని అధికారంలో ఉన్న నాయకులు ప్రయత్నించిన అధికారులు ఒప్పుకోవద్దని మంత్రి స్పష్టం చేసారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రామారావు, స్థానిక కార్పొరేటర్ డి. జ్యోతి రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరలో తాగునీటి సరఫరాకు 5500 నల్లాల ఏర్పాటు

**పారిశుధ్య కార్యక్రమాలకు ప్రాధాన్యత. 5700 టాయిలెట్లు నిర్మాణం, 5000 శానిటేషన్ సిబ్బంది**









**ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 23 (పీపుల్స్ న్యూస్)** హైదరాబాద్: దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క జాతరకు హాజరయ్యే కోట్లాది మంది భక్తులకు సురక్షిత తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు మేడారం జాతర ప్రాంతం మొత్తంలో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తోంది. ప్రధానంగా ఈ జాతరకు హాజరయ్యే భక్తులకు తాగునీటి సౌకర్యం, అన్ని టాయిలెట్ బ్లాక్స్ వద్ద నిరంతర నీటి సదుపాయం, అన్ని ప్రభుత్వ శాఖల వద్ద తాగునీటి సౌకర్యం, పెద్ద సంఖ్యలో టాయిలెట్ బ్లాకుల నిర్మాణం చేపట్టారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం- మిషన్ భగీరథ ఆధ్వర్యంలో దాదాపు 5500 తాత్కాలిక నల్లాలు ఏర్పాటు చేశారు. వీటిలో, 517 బ్యాటరీ ఆఫ్ టాప్స్, 47 సిస్టెర్న్స్, 312 సిస్టర్న్ టాప్స్ , 10 చలివేంద్రాలున్నాయి. 2024 జాతరలో 5222 నల్లాలు మాత్రమే ఏర్పాటు చేయగా ఈసారి జాతరకు 5500 నల్లాలు ఏర్పాటుచేయడం జరిగింది. ఈజాతరకు గాను రూ. 13.70 కోట్ల వ్యయంతో గ్రామీణ నీటి సరఫరా విభాగం- మిషన్ భగీరథ శాఖ ద్వారా 57 పనులను చేపట్టడం జరిగింది. గతంలో ఉన్న సదుపాయాలకు అదనంగా, ఒక అధికుల సామర్థ్యం కలిగిన బోర్ వెల్, రెండు బోరెవెల్-పంప్స్, ఐదు కొత్త సిస్టర్స్, ఒక కొత్త ఓ.ఎచ్.ఎస్.ఆర్, 26 టాయిలెట్ బ్లాక్స్, ఒక క్యూ-లైన్ నిర్మాణం, మరో 9 ఇతర పనులను చేపట్టి పూర్తి చేశారు. మేడారం ప్రధాన ఆలయం పరిసరాలు, జాతీయ రహదారి, పార్కింగ్ ప్రాంతాలు, వివిధ గ్రామాల నుండి వచ్చే దారులు, చెరువుల సమీపంలో ఈ తాగునీటి సౌకర్యంతోపాటు టాయిలెట్ లను ఏర్పాటు చేసారు. 5700 టాయిలెట్ల ఏర్పాటు మేడారానికి వచ్చే లక్షలాది భక్తుల సౌకర్యార్థం మేడారం తోపాటు చుట్టూ పక్కల ప్రాంతాల్లో దాదాపు 5700 టాయిలెట్లను తాత్కాలికంగా నిర్మించారు. మొత్తం 285 టాయిలెట్ బ్లాకులుగా ఏర్పాటు చేసి వీటిని పరిశుభ్4రంగా నిర్వహించేందుకు 255 సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. మేడారంలో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు 5000 శానిటేషన్ సిబ్బంది ఈనెల 28 నుండి 31 తేదీ వరకు జరిగే మేడారం జాతరకు దాదాపు కోటిన్నర మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఇంతటి భక్త జన సమూహానికి ఏవిధమైన ఇబ్బందులు కలుగ కుండా ఉండేందుకు ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అధిక సంఖ్యలో 5000 మంది పారిశుధ్య సిబ్బందిని ప్రత్యేకంగా నియమించింది. రోజుకు మూడు షిఫ్టులుగా పనిచేసి ఈ పారిశుధ్య సిబ్బంది, జాతర మొత్తం ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు వ్యర్థాలు, చెత్తను ఏరివేస్తారు. పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు, జాతర మొత్తాన్ని 25 సెక్టారులుగా విభజించి 526 పర్యవేక్షక అధికారులను నియమించారు. సేకరించిన వ్యర్థాలు, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడానికి, 100 ట్రాక్టర్లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా, దుమ్ము, ధూళి లేవకుండా రహదారులపై నీటిని స్ప్రే చేయడానికి 150 వాటర్ ట్యాంకర్లను కూడా ఉపయోగిస్తున్నారు.వీటితోపాటు పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణలో, వరంగల్ నగర పాలక సంస్థ, ఇతర మున్సిపాలిటీలనుండి 40 స్వచ్ఛ ఆటోలను, 16 డోజర్లు, 13 మొబైల్ టాయిలెట్స్, 18 స్వీపెంగ్ యంత్రాలు, 12 జె.సి.బి లను కూడా ప్రత్యేకంగా ఉపయోగిస్తున్నారు స్పెషల్ కమీషనర్, సమాచార,పౌర సంబంధాల శాఖచే జారీ చేయనైనది.

# గోపాల మిత్రల సేవలను రైతులు వినియోగించుకోవాలి

**ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరము**





**ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 23( పీపుల్స్ న్యూస్):** వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ – ములుగు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరము నిర్వహించడం జరిగినది. ఈ శిబిరమును సర్పంచ్ శ్రీ డాక్టర్ బానోత్ జైల్ సింగ్ ప్రారంభించడం జరిగింది. ఈ శిబిరమునకు 62 పశువులు రాగా వాటికి స్థానిక డాక్టర్ మహతి గర్భకోశ వ్యాధి నిర్ధారణ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక డాక్టర్ మహతి మాట్లాడుతూ లింగ నిర్ధారణ చేసిన ఆడ దూడలు పుట్టే స్కీము గోపాల మిత్రల వద్ద అందుబాటులో ఉన్నదని రైతులు వినియోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. అదేవిధం గా జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ – ఉమ్మడి వరంగల్ ఈ.ఓ. సంపత్ రావు మాట్లాడుతూ పాడి రైతులు చూడి నిలువని పశువులు ఏమైనా ఉంటే ఇటువంటి క్యాంపులలో చూడినిచ్చే విధంగా చూసుకోవాలని అదేవిధంగా పాడిపశువులకు విధిగా పచ్చిగడ్డి, మినరల్ మిక్చర్ అందించాలని కోరడం జరిగింది. ఈ శిబిరానికి ములుగు– డి.వి.ఎ.హెచ్.ఓ కొమురయ్య , ఏ.డి లు రఘుబాబు, గోపాలకృష్ణ, డాక్టర్లు నవత, శ్రీనిధి మరియు స్థానిక గోపాలమిత్రల సూపర్వైజర్ ఏ ఆయిలుమల్లు స్థానిక గోపాలమిత్రలు శనిగరపు గణేష్, రాజేందర్ లతోపాటు ఉపసర్పంచ్ కృష్ణ, కారోబార్ తులసిమొగ్గ కిషన్, రైతులు రవీందర్ రెడ్డి,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యే జీవితానికి పునాది..!!!

**విశ్వ భారతి విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ బంధారపు యాదగిరి గౌడ్.**
**విశ్వభారతి స్కూల్లో వసంత పంచమి వేడుకలు**
**ఘనంగా నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం**






**రామగుండం జనవరి 23 (పీపుల్స్ న్యూస్):** విశ్వభారతి స్కూల్లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సరస్వతి దేవిని ప్రార్థిస్తూ అక్షరాభ్యాస కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు తొలిసారిగా అక్షరాలు నేర్చుకోవడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణ విద్యార్థుల కిలకిలారావాలతో సందడిగా మారింది. విద్యే జీవితానికి పునాది అని బంధారపు యాదగిరి గౌడ్ అన్నారు .ఈ సందర్భంగా విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ, విద్యే జీవితానికి పునాది అని అన్నారు. చిన్న వయసులోనే మంచి విద్యా విలువలు అలవర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. వసంత పంచమి వంటి పర్వదినాల్లో అక్షరాభ్యాసం చేయడం ఎంతో శుభప్రదమని తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, నైతిక విలువలు పెంపొందించడమే విశ్వభారతి విద్యాసంస్థల లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎక్లాస్ పూర్‌లో మహిళా భవనానికి భూమి కేటాయించాలి..!!

**గ్రామ సర్పంచ్ జూపాక మమత శ్రీనివాస్**




**తహసీల్దార్‌కు గ్రామ పంచాయతీ వినతి**రామగుండం జనవరి 23 (పీపుల్స్ న్యూస్): అంతర్గాం మండలం ఎక్లాస్?పూర్ గ్రామంలో మహిళా భవన నిర్మాణానికి ప్రభుత్వ భూమి కేటాయించి అనుమతి ఇవ్వాలని కోరుతూ గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులు, మంగళవారం అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జూపాక మమత శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా వినియోగించాలనే ఉద్దేశంతో ఈ ప్రతిపాదన తీసుకువచ్చినట్లు తెలిపారు. మహిళల అభివృద్ధికి మహిళా భవనం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అలాగే గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించేందుకు అధికారుల సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లగిశెట్టి రాకేష్?తో పాటు వార్డ్ సభ్యులు తిగుట్ల నవీన్, విజయ కోట మాధవి, టి. దేవేందర్, బరుపతి చొక్కయ్య, ఆడెపు స్వరూప, పొట్ట సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు స్కామ్ నుండి డైవర్ట్ చేయడం కోసమే సిట్ విచారణ పేరుతో కాలయాపన

**మాజీ నగర గ్రంధాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్**



**అడ్డగుట్ట, జనవరి 23, (పీపుల్స్ న్యూస్ ) :** బొగ్గు స్కామ్ నుండి డైవర్ట్ చేయడం కోసమే సిట్ విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని మాజీ నగర గ్రంధాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిట్ విచారణకు హాజరవుతున్న నేపథ్యంలో ముందస్తుగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను పోలీసులు ఎక్కడికి అక్కడ కట్టడి చేశారు. ఇందులో భాగంగా అడ్డగుట్ట డివిజన్ కు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులను లాలాగూడ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అనంతరం మాజీ నగర గ్రంధాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్ ను పోలీసులు ఉదయం హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు పెట్టే అక్రమ కేసులు, అరెస్ట్ లకు బిఆర్ఎస్ పార్టీ భయపడదని, ధైర్యంగా ఎదుర్కొంటామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు

# మేడారం జాతరలో 5వ బెటాలియన్ ఎస్ డి ఆర్ ఎఫ్ సాహస రక్షణ -- ముగ్గురు సురక్షితం









**ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 23 (పీపుల్స్ న్యూస్):**–తెలంగాణ అతిపెద్ద జాతర మేడారం సందర్భంగా జంపన్న వాగు వద్ద పుణ్యస్నానాలు ఆచరిస్తుండగా జరిగిన ప్రమాదంలో మునిగి పోతున్న ముగ్గురిని ఎస్ డీ ఆర్ ఎఫ్ ( రాష్ట్ర విపత్తు స్పందన దళం ) 5వ బెటాలియన్, తెలంగాణ ప్రత్యేక పోలీస్ పోలీస్ సిబ్బంది సాహసోపేతంగా రక్షించారు. జంపన్న వాగులో పుణ్యస్నానాలను ఆచరించడానికి వచ్చిన భూపాలపల్లి వాసులు మేకల జంపయ్య (36), మేకల సరిత( 14) మేకల శిరీష (13) ముగ్గురు అకస్మాత్తుగా నీటిలో మునిగిపోవడంతో, అక్కడ విధుల్లో ఉన్న ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది (కానిస్టేబుల్ లు రాందాస్,ప్రవీణ్,రాజశేఖర్,రవి,రాజు,హరీష్)తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి నీటిలోకి దిగి, మునిగిపోతున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. రక్షించబడిన వారి కుటుంబ సభ్యులు ఎస్ డి ఆర్ ఎఫ్ రక్షక బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తూ,తమ కుటుంబ సభ్యుల ప్రాణాలను కాపాడినందుకు ధన్యవాదాలు తెలిపారు. మేడారం జాతర వంటి మహా ఆధ్యాత్మిక కార్యక్రమంలో ప్రజల ప్రాణ భద్రత కోసం ఎస్ డి ఆర్ ఎఫ్ ఎల్లప్పుడూ అప్రమత్తంగా విధులు నిర్వహిస్తుందని, ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా ప్రజలకు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉంటుందని 5వ బెటాలియన్ కమాండెంట్ కె. సుబ్రహ్మణ్యం పేరుకొన్నారు, అలాగే తన ప్రాణాలు సైతం తెగించి భక్తులను కాపాడినటువంటి సిబ్బందికి కమాండెంట్ అభినందనలు తెలియజేశారు.ఎస్ డి ఆర్ ఎఫ్ 5వ బెటాలియన్ సిబ్బంది సేవలు ప్రజల నుండి ప్రశంసలు పొందుతున్నాయి.

# చైన్ స్నాచింగ్ ముఠాకు చెక్..!!

**వరుస ఘటనల్లో ఇద్దరి అరెస్ట్ --**
**బంగారం, బైకులు స్వాధీనం**










**రామగుండం, జనవరి 23 (పీపుల్స్ న్యూస్):**రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా చైన్ స్నాచింగ్ ఘటనలకు పాల్పడిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్?కు తరలించినట్లు పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా బైక్ మెకానిక్ కామ్రే ప్రణయ్ (30) మరియు షేక్ షఫీయుద్దీన్ కలిసి ముసలి మహిళలను లక్ష్యంగా చేసుకుని చైన్ స్నాచింగ్?కు పాల్పడినట్లు విచారణలో ఒప్పుకున్నారు. వివిధ తేదీల్లో కమాన్?పూర్, లద్నాపూర్, సెంటినరీ కాలనీ, బేగంపేట ప్రాంతాల్లో బంగారు పుస్తెల తాళ్లు తెంపుకుని పరారైనట్లు పోలీసులు వెల్లడించారు. ఈ రోజు చోరీ చేసిన బంగారాన్ని మహారాష్ట్రలో అమ్మేందుకు కాళేశ్వరం వైపు వెళ్తుండగా సెంటినరీ కాలనీ వద్ద నిందితులను పట్టుకున్న పోలీసులు, వారి వద్ద నుంచి రెండు బంగారు పుస్తెల తాళ్లు (41.75 గ్రాములు), బజాజ్ డిస్కవర్ బైక్, బజాజ్ పల్సర్ బైక్, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన రామగిరి ఎస్ఐలు టి.శ్రీనివాస్, దివ్య, ముత్తరం ఎస?ఐ రవికుమార్ సహా సిబ్బందిని డీసీపీ అభినందించారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే రోడ్డు భద్రత..!!

**ప్రతి ప్రాణం అమూల్యం,, రోడ్డు నిర్లక్ష్యంపై యుద్ధం..!!**
**సీపీ అంబర్ కిషోర్ ఝా**







**రామగుండం, జనవరి 23 (పీపుల్స్ న్యూస్):**రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణాల రక్షణే లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ టౌన్?షిప్?లో "అరైవ్--అలైవ్" రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, పెద్దపల్లి డీసీపీ రామ్?రెడ్డి ఉత్తర్వులతో, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పర్యవేక్షణలో రామగుండం సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎన్టీపీసీ ఉద్యోగులు, యువకులు, ఆటో డ్రైవర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై షార్ట్ ఫిలిమ్స్, పాటలు, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా రోడ్డు ప్రమాదాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులతో కలిసి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం "అరైవ్--అలైవ్" వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, ప్రజలు బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలు పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని స్పష్టం చేశారు. తాము నిబంధనలు పాటించినా ఎదుటివారి నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వాహనాలు నడపాలని సూచించారు. నిబంధనల పాటన ద్వారా ప్రమాదాలను గణనీయంగా నియంత్రించవచ్చని తెలిపారు. ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాట్లాడుతూ, తమ సంస్థలోని ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత పాటించేలా చర్యలు తీసుకుంటామని, నిబంధనలు ఉల్లంఘించిన వారి వివరాలను పోలీసులకు తెలియజేస్తామని పేర్కొన్నారు. "నేను తప్పు చేయను, ఎదుటివారిని తప్పు చేయనివ్వను" అనే భావనతో ప్రతి పౌరుడు వ్యవహరించాలని, ప్రతి కుటుంబానికి ఒక్క ప్రాణం ఎంత విలువైనదో గుర్తించాలన్నారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర డీజీపీలు ప్రారంభించిన "అరైవ్--అలైవ్" కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ సి.హెచ్. శ్రీనివాస్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్?స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్?స్పెక్టర్ అనిల్ కుమార్, ఎన్టీపీసీ ఎస్?ఐ ఉదయ్ కిరణ్, రామగుండం ఎస్?ఐ సంధ్యారాణి, అంతర్గాం ఎస్?ఐ వెంకట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గుడిపల్లి చెన్నకేశవస్వామి బ్రహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ప్రారంభం..!!

**ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ చేతుల మీదుగా బ్రహ్మోత్సవాలకు శ్రీకారం**
**భూ--గర్భదేవి సమేతంగా ప్రత్యేక పూజలు**







**రామగుండం, జనవరి 23 (పీపుల్స్ న్యూస్):**పాలకుర్తి మండల పరిధిలోని గుడిపల్లి గ్రామం బోడగుట్టపై వెలసిన భూ--గర్భదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో బ్రహోత్సవాలు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై బ్రహ్మోత్సవాలకు అధికారికంగా శ్రీకారం చుట్టారు. బ్రహోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో భాగంగా భూ--గర్భదేవి సమేత చెన్నకేశవస్వామికి, అభయాంజనేయస్వామికి నవకలశ స్నపనం, ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ--ప్రసాద వినియోగం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణం భక్తుల నామస్మరణలు, మంత్రోచ్చారణలతో మార్మోగగా, పూజారులు సంప్రదాయ విధానంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. బ్రహోత్సవాల సందర్భంగా ఆలయాన్ని పూలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. పరిసర గ్రామాలైన గుడిపల్లి, జయారాం సహా ఇతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి గ్రామ సర్పంచ్ దంపతులు కాసర శ్రీనిధి, కరణాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు, భక్తబృందం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బ్రహోత్సవాలు కొనసాగనున్న రోజుల్లో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఓటు హక్కు ప్రతి పౌరుడి బాధ్యత..!!

### తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ అంతర్గాంలో జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమం అంతర్గాం మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ







**పెద్దపల్లి జిల్లా, అంతర్గాం, జనవరి 23 (పీపుల్స్ న్యూస్):**జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా అంతర్గాం మండల కేంద్రంలో విద్యార్థులు, స్థానికులు పాల్గొని జాతీయ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అంతర్గాం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ ఆధ్వర్యంలో చేపట్టారు.విద్యార్థుల చేత ఓటర్ ప్రతిజ్ఞ ర్యాలీ ముగిసిన తర్వాత, ప్రధాన చౌరస్తా వద్ద విద్యార్థుల చేత ఓటర్ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ, 18 సంవత్సరాలు పూర్తి చేసిన ప్రతి పౌరుడు ఓటు హక్కు వినియోగించుకోవడం కర్తవ్యం అని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు మతం, జాతి, కులం, భాష లేదా ఎటువంటి ఒత్తిడిలను పక్కన పెట్టి స్వతంత్రంగా ఓటు వేయాలని సూచించారు.ప్రజాస్వామ్య విధానాలకు ప్రతిజ్ఞ ప్రతిజ్ఞలో పాల్గొన్న విద్యార్థులు, గ్రామ ప్రజలు భారతీయ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత మరియు ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని కాపాడుతామని, ప్రతి ఎన్నికలో భయపడకుండా ఓటు వేస్తామని హామీ ఇచ్చారు. తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ "ఓటు హక్కు మన ఆయుధం, వినియోగించడం మన హక్కు" అని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తూము రవీందర్ పటేల్, డిప్యూటీ తహశీల్దార్ మల్యాల తిరుపతి, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎ. సుమలత, గిరిధవార్లు సడెంక శ్రీమాన్, సెర్వర్ లలిత, ఎం. పి. ఎస్. ఒ మల్లెపెల్లి శైలజ, ఆపరేటర్ పులి సతీష్, జి. వేణు, జి. పి. ఒ జిల్లా అధ్యక్షులు మద్రి శంకర్ స్వామి, వివిధ గ్రామాల జి. పి. ఒలు, జీ.పి.ఓలు న్యాతారి వినోద, బి. పుష్పలత, పి. రాజకుమార్, ఎన్. శ్రీనివాస్, కె. పోచం, జిల్లా ప్రజాపరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ శోభ, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అంతర్గాం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ విద్యార్థులు, యువతలో ఓటు హక్కు గురించి అవగాహన పెంచడం ద్వారా ప్రజాస్వామ్య విధానాలను బలోపేతం చేయాలని లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

# ఐఏఎస్ లకు శుభాకాంక్షలు తెలిపిన ఎదులాపురం వెంకటేష్..!!







### ఐఏఎస్‌గా పదోన్నతి పొందిన మధుసూదన్ నాయక్, శ్యామ్ ప్రసాద్ లాల్

**పెద్దపల్లి జనవరి 23 (పీపుల్స్ న్యూస్):**ఐఏఎస్‌గా పదోన్నతి పొందిన మధుసూదన్ నాయక్?ను పదోన్నతి శుభసందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.అదేవిధంగా ఐఏఎస్‌గా పదోన్నతి పొందిన శ్యామ్ ప్రసాద్ లాల్‌ను కూడా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా, ఐఏఎస్ అధికారులుగా వారు చేపట్టబోయే బాధ్యతలు మరింత విస్తృతంగా ఉండనున్నాయని, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, నిబద్ధతతో సేవలు అందించాలని కోరారు.పదోన్నతి సందర్భంగా మధుసూదన్ నాయక్, శ్యామ్ ప్రసాద్ లాల్ లకి కృతజ్ఞతలు తెలిపిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదులాపురం నీరజ వెంకటేష్

# మంజూరైన అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలి

### పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి







**పటాన్ చెరు, జనవరి 23, (పీపుల్స్ న్యూస్ ) :** పటాన్ చెరు, అమీన్పూర్ జిహెచ్ఎంసి సర్కిళ్ల పరిధిలోగల డివిజన్లలో మంజూరైన అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. అమీన్పూర్ సర్కిల్, పటాన్చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్లు, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు సర్కిళ్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల వివరాలను ఎమ్మెల్యే జిఎంఆర్ కు అధికారులు అందించారు. ఇటీవల బల్దియా పరిధిలో నూతనంగా ఏర్పడిన బొల్లారం, అమీన్పూర్, తెల్లాపూర్, ముత్తంగి, జేపీ కాలనీ, బీరంగూడ డివిజన్ల పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేయాలని సూచించారు. ప్రధానంగా సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణ పనులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. మంజూరైన పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ గడువులోగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని సూచించారు. నాణ్యత విషయంలో రాజీ పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈనెల 27న భారతి నగర్, రామచంద్రపురం, 28న పటాన్చెరు డివిజన్ల పరిధిలో 9 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. మరిన్ని అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పటాన్చెరు డిప్యూటీ కమిషనర్ సురేష్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ , ఈఈ సురేష్, డిఈ వెంకటరమణ, ఏఈలు సునీల్, శివ, దివ్యతేజ, లావణ్య, తేజశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ జీవితం నేటితరం యువతకు స్ఫూర్తిదాయకం



### పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి







**పటాన్ చెరు, జనవరి 23, (పీపుల్స్ న్యూస్ ) :** ఆంగ్లేయుల పాలన నుండి దేశాన్ని విముక్తి చేసిన మహోన్నత నాయకులలో సుభాష్ చంద్రబోస్ ఒకరిని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని యువజన వికాస సమితి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన 77 మీటర్ల జాతీయ పతాక ప్రదర్శన, ర్యాలీ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించి, సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేతాజీ జీవితం నేటితరం యువతకు స్ఫూర్తిదాయకామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, యువజన వికాస సమితి అధ్యక్షులు విజయ్, ప్రధాన కార్యదర్శి విజయ్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అశోక్, పృథ్వీరాజ్, శ్రీధర్ చారి, రుద్రారం శంకర్, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అనంతుల లెనిన్ కుటుంబానికి అండగా వ్యాల హరీష్ రెడ్డి..!!

### సోదరి నిర్మల మృతిపై సంతాపం రూ.10,000 ఆర్థిక సాయం



**పెద్దపల్లి, రామగుండం జనవరి 23 (పీపుల్స్ న్యూస్):**బీఆర్ఎస్ పార్టీ నాయకులు అనంతుల లెనిన్ సోదరి ఏళ్ల నిర్మల క్యాన్సర్ వ్యాధితో కొంతకాలంగా పోరాడుతూ మృతి చెందడంతో, విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల హరీష్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఈ విషయం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 43 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొబ్బిలి సతీష్ కుమార్ ద్వారా హరీష్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే స్పందించి మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రస్తుతం తాను అందుబాటులో లేకపోయినప్పటికీ, పార్టీ నాయకుని కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశంతో తక్షణ సాయంగా రూ.10,000 ఆర్థిక సహాయం అందజేయాలని ఆదేశించారు.హరీష్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ కార్పొరేటర్ బొబ్బిలి సతీష్ కుమార్ ఇతర స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బచ్చు రాజు, బట్టు తిరుపతి, బంగారు రమేష్, డెగ శ్రీనివాస్, మద్దెల అనిల్, ఉప్పు శ్రీనివాస, గసిగంటి రఘుపతి, మామిడి రమేష్, కొత్తపల్లి రవి, న్యాత రాజు, మాతంగి రాజు తదితరులు పాల్గొని నిర్మల మృతికి నివాళులర్పించారు

# ఈత చెట్టుపై నుంచి పడి చిరంజీవికి గాయాలు..!!

### కాలు విరగడంతో ఆసుపత్రికి తరలింపు
### బాధితుడు: మద్దీ చిరంజీవి గౌడ్





**రామగుండం, జనవరి 23 (పీపుల్స్ న్యూస్):**బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మడ్డి చిరంజీవి గౌడ్ ప్రమాదవశాత్తు ఈత చెట్టుపై నుంచి కింద పడి తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ప్రమాదంలో ఆయనకు కాలు విరగడంతో వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.గ్రామస్తుల సమాచారం మేరకు, మడ్డి చిరంజీవి గౌడ్ ఈత చెట్టుపైకి ఎక్కిన సమయంలో సమతుల్యత కోల్పోయి కింద పడిపోయినట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సహకరించి ఆయనను ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.ఈ ఘటనతో గ్రామంలో ఆందోళన నెలకొంది. వైద్యుల సూచనల మేరకు ఆయన ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# స్తంభానికి స్తంభమే ఆధారం,, ఎప్పుడు కూలిపోతుందో తెలియదు..!!

### కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం



**గోదావరిఖని, జనవరి 23 (పీపుల్స్ న్యూస్):**పద్మావతి కాలనీలోని ఒక ప్రధాన విద్యుత్ స్తంభం, ప్రైవేట్ కేబుల్ సంస్థల అధిక భారంతో పూర్తిగా దెబ్బతినిఉండటంతో ఎప్పుడైనా కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. స్తంభం పక్కన ఉన్న ప్రైవేట్ టెలికాం స్తంభం కూడా ప్రమాదకరంగా నిలబడి ఉండటం స్థానికుల్లో తీవ్ర భయాన్ని కలిగిస్తోంది.ప్రైవేట్ సంస్థల నిర్లక్ష్యం, అధికారులు పట్టించుకోలేదాప్రైవేట్ కేబుల్ సంస్థలు ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ స్తంభాలపై కేబుల్స్ వేసినప్పటికీ, సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఏవీ చర్యలు తీసుకోకపోవడం వలన ప్రజలు భయాందోళనలో ఉన్నారు.ప్రజల డిమాండ్: తక్షణమే చర్య ఏదైనా ప్రమాదం జరగకముందే, విద్యుత్ శాఖ మరియు మునిసిపల్ అధికారులు స్పందించి, పాడైన స్తంభాన్ని తొలగించి, కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలని 49 వ డివిజన్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.స్థానికులు ప్రశ్నిస్తున్నారు: "ప్రాణాలు పోయాక మాత్రమే స్పందిస్తారా, వర్షం, గాలి, ప్రతి క్షణం ప్రమాదకరంవర్షం కురిసినా, గాలి వీచినా స్తంభం కూలిపోనుందా అనేది ప్రతి క్షణం భయాన్ని కలిగిస్తోంది. కాలనీ వాసులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవన విధానం సాగిస్తున్నారు. కేబుల్ వైర్లు తొలగించని, పాడైన స్తంభాలను మార్పు చేయని పరిస్థితి పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది. సమర్థ యంత్రాంగం వెంటనే స్పందించకపోవడం ప్రజల్లో ఆందోళనను పెంచుతోంది.

# పొన్నం చొరవతో అభివృద్ధికి చిరునామాగా 60 వ డివిజన్..!!

### ప్రజాభద్రతకు సీసీ కెమెరాలు, మౌలిక సదుపాయాల్లో ముందడుగు



**రామగుండం జనవరి 23 (పీపుల్స్ న్యూస్):**రామగుండం కార్పొరేషన్ 60 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్ ప్రత్యేక చొరవతో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 వ డివిజన్ అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగింది. ఈ డివిజన్?లో ప్రజల భద్రత, మౌలిక వసతులు, సౌకర్యాల కల్పనలో కీలక పాత్ర పోషించిన వ్యక్తిగా కార్పొరేటర్ అభ్యర్థి పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్ ప్రత్యేక గుర్తింపు పొందారు.డివిజన్? లో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా ప్రజాభద్రతకు పెద్దపీట వేసిన ఘనత పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్?కే దక్కుతోంది. ముఖ్యమైన కూడళ్లలో, నివాస ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో నేరాల నియంత్రణకు, మహిళలు, వృద్ధులు నిర్భయంగా సంచరించేందుకు ఉపయోగకరంగా మారింది.అదేవిధంగా డివిజన్?లో రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య కార్యక్రమాలు, త్రాగునీటి సరఫరా వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, డివిజన్ సమస్యలను నేరుగా గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారాల దిశగా పనిచేస్తున్న నాయకుడిగా పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్ నిలిచారని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని ప్రశంసించారు.డివిజన్?ను అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలిపే లక్ష్యంతో పని చేస్తానని, ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని ఈ సందర్భంగా పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్ తెలిపారు.

# తెలంగాణను దేశానికి ఆదర్శ రోడ్డు భద్రతా రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి.









**హైదరాబాద్: క్రైమ్ బ్యూరో, జనవరి 23, (పీపుల్స్ న్యూస్ ) :** తెలంగాణను దేశానికి ఆదర్శ రోడ్డు భద్రతా రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని . డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిజామాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు నిర్వహించిన కార్యక్రమాల సంఖ్య 3,836కు చేరింది.రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు, ప్రాణనష్టాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా ఈ రోడ్ సేఫ్టీ అవగాహన ప్రచారాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతను సామూహిక ఉద్యమంగా మార్చడమే ప్రధాన ఉద్దేశంగా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి పౌరుడిలో రోడ్డు భద్రత పట్ల బాధ్యతాభావం పెంపొందించడం, ప్రమాదాలకు దారితీసే నిర్లక్ష్యపు ప్రవర్తనను తగ్గించడం, డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని బలోపేతం చేయడం ఈ ప్రచార కార్యక్రమం ప్రధాన లక్ష్యాలు. గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్టం చేస్తూ సమగ్ర అవగాహన కల్పిస్తున్నామన్నారు. .విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు, మీడియా, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖలు, న్యాయవ్యవస్థ ప్రతినిధుల భాగస్వామ్యంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం కొనసాగుతోందన్నారు. హెల్మెట్ వినియోగం , సీటుబెల్ట్ ధరించడం, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం నివారణ, మద్యం సేవించి డ్రైవింగ్?పై కఠిన చర్యలు, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటో ఓవర్?లోడింగ్, మీటర్--యూనిఫాం నిబంధనల అమలు, హైబీమ్ లైట్ల దుర్వినియోగం చేయకపోవడం, ఎడమవైపు నుంచి ఓవర్?టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్ల నిర్మూలన వంటి ప్రాధాన్యత అంశాలను ఆయా కార్యక్రమాల్లో వివరిస్తున్నారు. జిల్లా స్థాయిలో పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు అన్ని శాఖలతో సమన్వయం చేస్తూ ఈ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. డివిజన్ స్థాయిలో ఎస్డీపీఓలు, మండల స్థాయిలో సీఐలు, ఎస్సైలు, గ్రామాల్లో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ ట్రాఫిక్ సేఫ్టీ కమిటీల ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందిస్తున్నారు. ఉపాధ్యాయులు, అంగన్?వాడీ కార్యకర్తలు, ఎన్?సీసీ ప్రతినిధులు, యువత, ఆటో డ్రైవర్లు, ట్రాక్టర్ యజమానులు తదితరులను ఈ ఉద్యమంలో భాగస్వాములుగా చేస్తున్నారు. డిఫెన్సివ్ డ్రైవింగ్, విద్యార్థులు--యువత అవగాహన, గ్రామీణ రోడ్డు భద్రత, మహిళలు--కుటుంబ భద్రత, మద్యం సేవించి వాహనం నడపేవారిపై జీరో టాలరెన్స్, కార్పొరేట్--రవాణా రంగ సహకారం వంటి అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.గ్రామ సభలు, విద్యాసంస్థలు, ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ ట్రావెల్స్, క్యాబ్ సేవలు, మాల్స్, మార్కెట్లు, రైతు బజార్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మత సంస్థలు, స్వయం సహాయక సంఘాలతో కలిసి విస్తృత ప్రచారం చేపడుతున్నారు. ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్ స్పాట్ల వద్ద ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేసి, తెలంగాణను రోడ్డు భద్రతలో దేశానికి ఆదర్శంగా నిలబెట్టే దిశగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు.

# ఈవీల వినియోగం తో పర్యావరణంతో పాటు భారత ఆర్థిక వ్యవస్థకు ఎంతగానో మేలు

## పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి








**పటాన్ చెరు, జనవరి 23, (పీపుల్స్ న్యూస్ ) :**

ఈవీల వినియోగం వలన పర్యావరణంతో పాటు భారత ఆర్థిక వ్యవస్థకు ఎంతగానో మేలు కలుగుతుందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫిల్లింగ్ స్టేషన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జిఎంఆర్ థండర్ ఈవి చార్జింగ్ స్టేషన్ ను శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, ఇంధన పొదుపు అంశాలలో విద్యుత్ వాహనాలు గణనీయమైన ప్రగతి సాధిస్తున్నాయన్నారు. భవిష్యత్తు అంతా విద్యుత్ వాహనాలదేనని అన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో ఇటీవల విద్యుత్ వాహనాల వినియోగం పెరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యుత్ వాహనదారుల సౌకర్యార్థం చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం వ్యక్తిగత, ప్యాసింజర్ వాహనాల కొనుగోలులో విద్యుత్ వాహనాలకే వినియోగదారులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం విద్యుత్ వాహనాల కొనుగోలు అంశంలో పెద్ద ఎత్తున రాయితీలు అందిస్తుందని తెలిపారు. స్వయం ఉపాధి కోసం నేటి తరం యువత చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు విషయంలో ఆసక్తి కనబరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో థండర్ ప్లస్ సంస్థ సీఈఓ రాజు, జనరల్ మేనేజర్ సతీష్, రాకేష్, భద్రాల భాస్కర్ రెడ్డి, శ్రీనాథ్, కౌశిక్, శ్రేయ, తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ దిశగా భారీ ఎత్తున అమెరికా బలగాలు ట్రంప్ సంచలన ప్రకటన



**ఇరాన్ :** ఇరాన్‌లో నెలకున్న పరిస్థితులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక పెద్ద సైనిక దళం ఇరాన్ దిశగా వెళ్తోందని ఆయన అన్నారు. ఇరాన్‌పై ఒత్తిడిని కొనసాగిస్తూనే, సైనిక చర్య ఉండకపోవచ్చని ఆయన ఇటీవల వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. గత వారం, ఇరాన్?లో ప్రభుత్వ వ్యతిరేక నిరసనకారులపై జరిగిన హింసాత్మక అణచివేతపై ట్రంప్ తీవ్రంగా స్పందించారు. నిరసనకారుల మరణశిక్షలను ఇరాన్ నిలిపివేసిందని వైట్‌హౌస్ పేర్కొనడంతో టెహ్రాన్‌పై దాడి చేస్తానన్న బెదిరింపులను ట్రంప్ వెనక్కి తీసుకున్నారు.అయితే, గురువారం మాత్రం మళ్లీ మాట మార్చిన అమెరికా అధినేత.. సైనిక సన్నాహాలు కొనసాగుతున్నాయని ధ్రువీకరించారు. అమెరికా మీడియా నివేదికల ప్రకారం.. గతవారం ఖూూ అబ్రహం లింకన్ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్‌ను దక్షిణ చైనా సముద్రం నుంచి పశ్చిమాసియాకు తరలించాలని ఆదేశించారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక ఫోరమ్ నుంచి తిరిగి వస్తూ ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో ట్రంప్ మాట్లాడుతూ 'మేము ఇరాన్‌ను గమనిస్తున్నాం' అని చెప్పారు. 'మీకు తెలుసు, మేము ముందుజాగ్రత్తగా చాలా నౌకలను ఆ దిశగా పంపుతున్నాం... మేము ఒక పెద్ద సైన్యాన్ని ఇరాన్ వైపు పంపుతున్నాం' అని తెలిపారు.ఏమీ జరగకూడదని తాను కోరుకుంటున్నాను, కానీ మేము వారిని చాలా జాగ్రత్తగా గమనిస్తున్నామని ట్రంప్ పేర్కొన్నారు. ఆయన ఆ సైనిక దళాన్ని 'ఒక ఆర్మాడా', 'భారీ నౌకాదళం' అని అభివర్ణించారు. రాజకీయ ప్రభావాల కు దూరంగా డబ్ల్యూహెచ పనిచేయనందున తాము తప్పుకుంటున్నట్టు ట్రంప్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఇక డబ్ల్యూహెచకు బాకీ పడ్డ మొత్తాల్ని చెల్లించాల్సిన బాధ్యత కూడా తమపై లేదని అమెరికా ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. డబ్ల్యూహెచను వీడేముందు బాకీలను చెల్లించాలన్న చట్టబద్ధ నిబంధన ఏదీ లేదని తెలిపాయి2022, 2023 సంవత్సరాల్లో డబ్ల్యూహెచకు అమెరికా ఏకంగా 1.3 బిలియన్ డాలర్లబహుశా దానిని ఉపయోగించాల్సిన అవసరం ఉండకపోవచ్చని అన్నారు. తన బెదిరింపులతోనే ఇరాన్? 837 మంది నిరసనకారుల ఉరిశిక్షలను ఆపివేసిందని ట్రంప్ పునరుద్ఘాటించారు. ఇరాన్?తో మాట్లాడటానికి తాను సిద్ధంగా ఉన్నానని కూడా ఆయన స్పష్టం చేశారు.నిరసనలకు సంబంధించి తమ మొదటి అధికారిక గణాంకాలను ఇరాన్ బుధవారం వెల్లడించింది. ఇటీవల తగ్గినట్లు కనిపించిన ఈ నిరసనలలో 3,117 మంది మరణించారని అధికారులు తెలిపారు. అయితే, మానవ హక్కుల సంఘాల ప్రకారం.. ఈ సంఖ్య ఇంకా ఎక్కువగా ఉండవచ్చని అంచనా. ఇరాన్ అణు, బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమాలను బలహీనపరిచే లక్ష్యంతో ఇజ్రాయెల్ గతేడాది జూన్?లో చేపట్టిన 12 రోజుల యుద్ధానికి వాషింగ్టన్ మద్దతు ఇచ్చి, అందులో పాల్గొన్న తర్వాత, ఇరాన్?పై సైనిక చర్య అవకాశాన్ని ట్రంప్ పదేపదే ప్రస్తావిస్తూనే ఉన్నారు.

# డబ్ల్యూహెచ నుంచి తప్పుకున్న అమెరికా! రూ. 2382 కోట్లు బాకీ




**అమెరికా :** ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా తాజాగా వైదొలగింది. డబ్ల్యూహెచ నుంచి తప్పుకుంటా మని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతో కాలంగా చెబుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం అధికారికంగా యూఎస్ డబ్ల్యూహెచ నుంచి తప్పుకుంది. ఇప్పటివరకూ ప్రపంచ ఆరోగ్య సంస్థకు అమెరికా 260 మిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంది డబ్ల్యూహెచు అన్ని రకాల నిధుల విడుదలను నిలిపివేసినట్టు అమెరికా వైద్య శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా వివిధ డబ్ల్యూహెచ కార్యాలయాల్లో పనిచేస్తున్న అమెరికా సిబ్బందిని కూడా వెనక్కు పిలిపించినట్టు తెలిపింది. అంతేకాకుండా, డబ్ల్యూహెచ ప్రాయోజిత కమిటీలు, వర్కింగ్ గ్రూప్?లు, ఇతర వేదికల్లో పాలుపంచుకోబోమని కూడా తెలిపింది. డబ్ల్యూహెచ్ఓ నుంచి వైదొలగినట్టు ట్రంప్ జారీ చేసిన ఆదేశాల మేరకు యూఎస్ వైద్య శాఖ ఈ ప్రకటన చేసింది. కొవిడ్ సంక్షోభ సమయంలో డబ్ల్యూహెచ వైఫల్యం, సంస్కరణలు చేపట్టలేకపోవడం, రాజకీయ ప్రభావాల కు దూరంగా డబ్ల్యూహెచ పనిచేయనందున తాము తప్పుకుంటున్నట్టు ట్రంప్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఇక డబ్ల్యూహెచకు బాకీ పడ్డ మొత్తాల్ని చెల్లించాల్సిన బాధ్యత కూడా తమపై లేదని అమెరికా ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. డబ్ల్యూహెచను వీడేముందు బాకీలను చెల్లించాలన్న చట్టబద్ధ నిబంధన ఏదీ లేదని తెలిపాయి2022, 2023 సంవత్సరాల్లో డబ్ల్యూహెచకు అమెరికా ఏకంగా 1.3 బిలియన్ డాలర్ల నిధులను సమకూర్చింది. యూఎస్ తప్పుకున్న నేపథ్యంలో డబ్ల్యూహెచ ై ప్రభావం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజారోగ్య సంబంధిత కార్యక్రమాలపై అధిక ప్రభావం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# బెంగళూరు వాసులకు గుడ్ న్యూస్ బైక్ టాక్సీలకు కోర్టు అనుమతి




**బెంగళూరు :** నగరవాసులకు కర్ణాటక హైకోర్టు ఊరటకలిగించే తీర్పునిచ్చింది. బెంగళూరు సహా రాష్ట్రవ్యాప్తంగా బైక్ టాక్సీలకు అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇది ప్రయాణికులకే కాకుండా.. బైక్ టాక్సీ నడిపే నిరుద్యోగ యువతకు కూడా ఎంతో మేలు చేస్తుంది. బైకులు నడిపే కెప్టెన్లు ఇకపై చట్టబద్ధంగా బైకులు నడుపుకోవచ్చు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ విభు బక్రు, జస్టిస్ సీఎం జోషితో కూడిన ధర్మాసనం వాహనదారులకు అనుకూలంగా శుక్రవారం తీర్పునిచ్చింది.బైకు టాక్సీలు చెల్లుబాటు కావంటూ గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. బైకులు టాక్సీలుగా కొనసాగేందుకు.. అంటే మనుషుల్ని రవాణా చేసేందుకు పనికిరావని, వాటిని రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్ పై గత ఏడాది ఏప్రిల్ లో హైకోర్టు ఒక తీర్పునిచ్చింది. దీని ప్రకారం.. బైకుల్ని టాక్సీలుగా వాడకూడదని ఆదేశించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ ఉబర్ సహా పలు సంస్థలు తిరిగి కోర్టును ఆదేశించాయి. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం బైకుల్ని కూడా టాక్సీలుగా పరిగణించాలని ప్రభుత్వానికి నేడు ఆదేశాలు జారీ చేసింది. మోటారు వాహన చట్టం ప్రకారం.. బైకుల్ని టాక్సీలుగా నడిపేందుకు దరఖాస్తు చేసుకున్న వారికి అనుమతులివ్వాలని సూచించింది.కొత్త దరఖాస్తుల్ని కూడా తీసుకోవాలని, అనుమతులిచ్చేముందు బైకుల పనితీరు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి ఇతర ప్రమాణాల్ని పరిశీలించాలని సూచించింది. టాక్సీగా నడిపే ప్రతి బైకును రిజిష్టర్ చేయాలని ఆదేశించింది. ఈ తీర్పు విషయంపై కర్ణాటక ప్రభుత్వం స్పందించింది. ఇప్పటికే ఈ విషయంలో ప్రభుత్వం ప్రమాణాల్ని పాటిస్తోందని, తమ పాలసీ అనుకూలంగా ఉందని, కొత్త పాలసీ అవసరం లేదని వ్యాఖ్యానించింది.

# జనగణనకు రంగం సిద్ధం ఏప్రిల్ 1 నుంచి తొలిదశ




**ఢిల్లీ, జనవరి 23:** దేశ వ్యాప్తంగా జనగణనకు 2026 )రంగం సిద్ధమైంది. రెండు దశల్లో జనగణన చేపట్టాలని ఇప్పటికే కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. జనగణనలోనే కులగణన కూడా కేంద్రం చేపట్టనుంది. 2026 ఏప్రిల్? 1 నుంచి తొలిదశ జనగణన ప్రారంభం కానుంది. తొలిదశలో గృహ గణన కోసం కేంద్ర హోం శాఖ ప్రశ్నావళిని రూపొందించింది. 33 ప్రశ్నలతో మోదీ సర్కార్గెజిట్ విడుదల చేసింది. ఇంటి వివరాలతో పాటు ఇంటర్‌నెట్, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల వాడకం, వాహన వినియోగం వంటి వివరాలు కూడా సేకరించాలని ఆదేశించింది.కుటుంబంలో ఎవరెవరు ఏయే పని చేస్తున్నారో స్పష్టమైన వివరాలు సేకరించాల్సిదే కేంద్రం తేల్చి చెప్పింది. ఏ విధమైన మరుగుదొడ్డి ఉందో రికార్డుల్లో స్పష్టంగా చెప్పాలని గణన అధికారులకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. స్నానాల కోసం ఏ తరహా బాత్‌రూం ఉందో వివరాల్లో పొందుపరచాలని తెలపాలని వెల్లడించింది. వంట కోసం వాడుతున్న గ్యాస్ వివరాలను కూడా అధికారులు సేకరించనున్నారు. ఇంటి యజమాని ఎస్సీ, ఎస్టీ, ఇతర ఏ వర్గానికి( చెందిన వారో అనే వివరాలు తప్పక నమోదు చేయాల్సి ఉంటుంది.

# రిపబ్లిక్ డే వేడుకలు జరగనివ్వమంటూ ఖలిస్థానీ ఉగ్రవాది యాక్షన్

**ఢిల్లీ :** దేశ రాజధానిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సమీపిస్తున్న తరుణంలో.. శాంతి, భద్రతలకు విఘాతం కలిగించేలా బెదిరింపులకు పాల్పడుతున్న ఖలిస్థానీ ఉగ్రవాదిపై ఢిల్లీ పోలీసులు యాక్షన్ తీసుకున్నారు. ముఖ్యంగా భారత సార్వభౌమత్వానికి భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న 'సిక్కు ఫర్ జస్టిస్' (ఎస్ఎఫ్‌జే) నేత గురుపత్వంత్ సింగ్ పన్నూన్?పై ఢిల్లీ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు.కుట్రలు.. బెదిరింపులు.. పోలీసుల నిఘా!అసలు గొడవ పన్నూన్ సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన ఓ ఆడియోతో మొదలైంది. ఢిల్లీలోని రోహిణి, దాబ్రి వంటి ప్రాంతాల్లో తమ స్లీపర్ సెల్స్ ద్వారా ఖలిస్థానీ అనుకూల పోస్టర్లు అతికించామని పన్నూన్ ఆ వీడియోలో ప్రగల్భాలు పలికాడు. ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేయగా.. ఎక్కడా అలాంటి పోస్టర్లు కనిపించలేదు. అయితే ఇదంతా కేవలం భయాందోళనలు సృష్టించేందుకే అతడిలా చేశాడని గుర్తించిన అధికారులు అతడిపై చర్యలకు దిగారు. ఈక్రమంలోనే భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్లు 196, 197, 152, 61 కింద అతనిపై కేసులు నమోదు చేశారుక్రొయేషియాలో రెచ్చగొట్టే చర్యలు.. భారత జెండాకు అవమానం!ఒకవైపు భారత్‌లో బెదిరింపులు చేస్తూనే..

# దుండిగల్ మున్సిపాలిటీలో

# ఆగని అక్రమ నిర్మాణం

## -- అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వానికి భారీ నష్టం

**కుత్బుల్లాపూర్ : జనవరి 23 (పీపుల్స్ న్యూస్)**
దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేకుండా చేపట్టిన సెల్లార్ నిర్మాణం మరోసారి చర్చనీయాంశంగా మారింది. బౌరంపేట విలేజ్ లోని డాలర్ డ్రీమ్స్ కాలనీ ప్లాట్ నెంబర్ 5 లో అక్రమ నిర్మాణమని గతంలో ఈ అక్రమ నిర్మాణంపై అధికారులు చర్యలు తీసుకున్నట్లు చెప్పుకున్నప్పటికీ, ప్రస్తుతం అదే నిర్మాణం యథేచ్ఛగా కొనసాగుతుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. G+2 అనుమతి, G+4 పైన పెంట్ హౌజ్ నిర్మాణం చేస్తున్నారు.



**టౌన్ ప్లానింగ్ పై విమర్శలు .!**
టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన అధికారులు కళ్లెదుటే నిర్మాణ పనులు సాగుతున్నా, ఎలాంటి అడ్డుకట్ట వేయకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ నిర్మాణం జరగడం వల్ల భవిష్యత్తులో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు గుర్తు చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు వలన ప్రభుత్వానికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వ ఆదేశాలు, చట్టాలు ఉన్నా, మరోవైపు వాటిని


పీపుల్స్ న్యూస్
www.peoplesnews.in
23 Jan 2026 - Page 4

**ఆగని అక్రమ నిర్మాణం..! ?**

**గతంలో నామమాత్రంగా కూల్చివేత..! ప్రస్తుతం శర వేగంగా నిర్మాణం.**

**కుత్బుల్లాపూర్ : జనవరి 22 (పీపుల్స్ న్యూస్)**అక్రమ నిర్మాణాలను కట్టడి చేయడంలో అధికారులు విఫలమయ్యారన్నదానికి బౌరంపేటలోని "డాలర్ డ్రీమ్స్ స్ట్రీట్" లో జరుగుతున్న ఒక అక్రమ నిర్మాణమే ఇందుకు ఒక పెద్ద ఉదాహరణ. ఎలాంటి అనుమతి లేకుండా ఓ భారీ సెల్లార్ నిర్మించడంతోపాటు అక్రమంగా మరో రెండు అంతస్తులు నిర్మాణం చేపడుతున్నాడు. దుండిగల్ సర్కిల్ 59 పరిధిలోకి వచ్చే ఈ నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ అధికారులు ముడుపులు తీసుకుని అక్రమ నిర్మాణ దారుడు కి సహకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కారణం తోనే పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణం జరుగుతున్న అధికారులు పెద్దగా పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆరోపించారు. అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు తమకేం పట్టదు అన్నట్లు వ్యవహరించడం వారి అవినీతిని బట్టబయలు చేస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.
గతంలో పాక్షికంగా డెమోషన్..!
బౌరంపేట డాలర్ డ్రీమ్ స్ట్రీట్ లోని సాయిబాబా టెంపుల్ పక్కన ప్లాట్ నెంబర్ 5 లో నిర్మించే భవనం అక్రమ నిర్మాణమని గతంలో టౌన్ ప్లానింగ్ అధికారులు తేల్చారు. అయితే అధికారులు అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకుంటామని చెప్పి, నామమాత్రంగా గోడలను కూల్చివేసి, ఆపై సదరు నిర్మాణదారుడుతో కుమ్మక్కయ్యారు. అక్రమ నిర్మాణం అని ఒక్కసారి చర్యలు తీసుకున్న తర్వాత... తిరిగి ఆ నిర్మాణం జరుగుతుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు ఆ పనులను ఆపడం లేదని ప్రశ్నిస్తున్నారు. నిర్మాణదారుడు అధికారులకు ముడుపులు ఇవ్వడం వలన వారు అక్రమ నిర్మాణం వైపు తొంగి చూడడం లేదని స్థానిక ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ఒకవేళ అధికారులు కానీ ముడుపులు తీసుకోకపోతే ఇంత పెద్ద అక్రమ నిర్మాణం ఎలా సాధ్యమవుతుందని ప్రజల ప్రశ్నిస్తున్నారు. అధికారులు మారిన... వార్డులు మారిన... మారని అక్రమ నిర్మాణాలు.
జీహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేసే ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో అధికారులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారు. ఎందుకంటే అనేకమంది టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ వసూళ్లకు అలవాటు పడి అక్రమార్కులకు అండగా నిలుస్తున్నటువంటి ఘటనలు ఎన్నో కళ్ళ ముందు కనిపిస్తున్నప్పటికీ వారిని నిలువరించేవారు లేరని ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని కిందిస్థాయి అధికారులకు తెలియజేసినప్పటికీ వీరు మాత్రం వారి ఆదేశాలను పట్టించుకోకుండా.. ధనార్జనే లక్ష్యంగా ముందుకు పోతున్నారు. అధికారులు మారిన, వార్డులు మారిన, అక్రమ నిర్మాణాలు మాత్రం ఆగడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా బౌరంపేటలోని అనుమతులకు మించి నిర్మిస్తున్న ఈ అక్రమ నిర్మాణం పై దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఏసిపి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

పట్టించుకోని పరిస్థితి నెలకొంది. అధికారుల నిర్లక్ష్యమే కాకుండా,
కొందరు అడ్డగోలు లంచాలు తీసుకుని అక్రమ నిర్మాణాలకు మద్దతు ఇస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల సహకారం లేకుండా ఇలాంటి నిర్మాణాలు సాధ్యం కాదని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. తక్షణమే




ఉన్నతాధికారులు స్పందించి, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.
లేకపోతే దుండిగల్ మున్సిపాలిటీ పరిధి అక్రమ నిర్మాణాలకు కేంద్రంగా మారే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
నగరాన్ని సురక్షితంగా ఉంచడం.
ప్రజల ప్రాణాలను
కాపాడటం.
భవిష్యత్తును చట్టబద్ధంగా నిర్మించడం. టౌన్ ప్లానింగ్ అధికారులు కఠినంగా వ్యవహరిస్తేనే అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట పడుతుంది. లేకపోతే నేడు నిలిచిన గోడ రేపు కూలే ప్రమాదంగా మారుతుందని ప్రజలు చెబుతున్నారు.

## సత్తుపల్లిమైనారిటీగురుకులంలో అడ్మిషన్లు ప్రారంభించి పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి





**సత్తుపల్లి:**సత్తుపల్లి పట్టణంలోని స్థానిక గుడిపాడు రోడ్లో గల తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనది. అడ్మిషన్లు 2026- 27 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ మరియు బైపీసీ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు ఆన్లైన్ ప్రక్రియ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మె ల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దం పతులు హాజరైనారు.కార్యక్రమంలో భాగ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మరియు క్రిస్టియన్ మైనారిటీ పేద వర్గాల వారిని దృష్టిలో ఉంచుకొని వారి అభ్యున్నతి కొరకు మైనారిటీ గురుకుల పాఠశాలలనుఅంకితభావంతోనడిపిస్తుంది అని తెలిపారు.అందుకనిఈసొసైటీలో విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలుఖర్చుచేస్తుందనితెలిపారు.ఈ అవకాశాన్ని మైనారిటీలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా ఈ సంస్థలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల నిరంత రసేవ ప్రశంసనీయమైనదని తెలిపారు. దానికితా ర్కాణం విద్యార్థుల ప్రతిభే అని దానికి ప్రత్యక్ష ఉదాహరణ మన స్కూల్ మరియు కాలేజీ ప్రిన్సిపాల్ కత్తి వెంకటరామయ్య అని తెలిపి ప్రత్యేకంగా ఆయనను అభినందించారు. అలాగే మన సత్తుపల్లి లో ఉన్న ఈ మైనారిటీ గురుకులంలో ప్రతిపేదమైనారిటీవి ద్యార్థులుఅ డ్మిషన్లుతీసుకోవాలన్నారు.అలాగే నేటి రోజుల్లో ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు ఆకాశం వైపు చూస్తున్నాయని అయినాప్రభుత్వం ఎన్నో సౌక ర్యాలు కల్పిస్తున్నప్పుడు వాటిని సద్విని యోగం చేసుకోవాలని హితవు పలికారు.అలాగే తాను చదివే రోజుల్లో ఇన్ని సౌకర్యాలు లేవన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభించారు. ఇంకా ఈ కార్యక్రమానికి హాజరైన విశిష్ట అతిథి ఖమ్మం జిల్లా మైనారిటీ విద్యాసంస్థల ప్రాంతీయ సమన్వయ అధికారిణి అరుణకుమారి 2026- 27 అడ్మిషన్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్ ఎల్ సి మాట్లాడుతూ దేశంలోనే తలమానికంగా మన గురుకులాలు ఉన్నాయని చరిత్ర తెలుపు తుందని అందుకు ఉదాహరణగా బీహార్ లోని నలంద విశ్వవిద్యాలయం అని, ఎంతో మంది విదేశీయులు అక్కడ చదువుకొని గొప్పవారిగా రాణించారని ఆ స్పూర్తితోనే మన రాష్ట్రంలో గురుకులాల వ్యవస్థ ఏర్పాటు చేయబడిందని వాటిని సద్వినియోగ పరుచుకోవాలని ప్రతి ఒక్క పేద ముస్లిం విద్యార్థి చదువుకొని వారి భవిష్యత్తుకు రాచబాట వేసుకోవాలని తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు వసతి భోజనం, పుస్తకాలు, బట్టలు మొదలైన సౌకర్యాలు ఉచితంగా కల్పిస్తుందని తెలిపారు. తమ విద్యార్థులకు ప్రపంచాన్ని పరిచయం చేసే ఇంగ్లీష్ మీడియంలోనే విద్యా బోధన ఉంటుందని తెలిపారు. అలాగే విద్యార్థుల ప్రగతికి అనునిత్యం కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ కే.వెంకట్రామయ్యని అభినందించారు. ఇంకాఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ కె.వెంకటరామయ్య మాట్లాడుతూ ఇంత బిజీ షెడ్యూల్లో కూడా తమ అభ్యర్థనను మన్నించి కార్యక్రమానికి విచ్చేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో దేనిమీదైనా పట్టు సాధించాలంటే అది కేవలం చదువుకోవడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని తెలిపి, నిరక్షరాస్యుడైన కుచేలుడు ప్రపంచాన్ని చుట్టి రావాలంటే కేవలం చదువుకుంటేనే సాధ్యమవుతుందని తెలిపారు. అందుకని జ్ఞానాన్ని ,తెలివినిమేల్కొల్పేది చదువేననితెలిపారు. అందుకనిమహాకవి కాళోజీ అన్నట్లు ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళ కలయిక అని తెలిపారు అన్నారు.అలాగే ఖమ్మం ఆర?ల్ సి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి కె. సీతారాములు, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, విఎంసి జి.చెన్నారావు, మైనారిటీ రిలీజియన్ పెద్దలు షేక్ నాయబ్ రసూల్,ఎండి కమల్ పాషా, ఎస్ ఐ ఓ సత్తుపల్లి ముజీబుర్రహ్మాన్, హిందీ పండిట్ కిష్టారం ఎండి రియాజ్,సి సి ఓ లక్మోజీ ఎస్సీఓవై.శేషగిరి ,దొడ్డాకుల గోపాల్ రావు,పువ్వాళ్ళ ఉమా ఇతర ఉపాధ్యాయులు, ఇమాములు, సదర్లు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ లో చేరిన సామాజిక వేత్త



**కరీంనగర్ ప్రతినిధి:-** కరీంనగర్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. కార్పొరేషన్ 63వ డివిజన్ నివాసముంటున్న సామాజిక కార్యకర్త, ఆదరణ స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకురాలు కర్రె పావని-రవి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సామాజిక కార్యకర్త కర్రె పావనితో పాటు కర్రె బీరయ్య, కర్రె శ్రీనివాస్, ప్రభాకర్, సాయి, రజిత, కోమలత, స్వప్న, మమత, పద్మ తో పాటు దాదాపు 200 మంది డివిజన్ వాసులు కాంగ్రెస్ పార్టీ చేరారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చినా, 10 ఏళ్ల తరువాత మళ్లీ ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ అన్నారు. బిఆరస్ పదేళ్ల పాలనలో కనీసం ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ఇల్లు కట్టించిన పాపానపోలేదని గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో మహిళలకు ఉచిత ఆర్టిసి ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం పంపిణీ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.63వ డివిజన్ లో గత 6 సం.రాలుగా స్వచ్ఛంద సంస్థను స్థాపించి పేద మధ్య తరగతి ప్రజలకు కావలసిన ఆర్థిక సహాయాన్ని, వస్తు సామాగ్రిని అందజేస్తున్నామని కర్రె పావని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరం మట్టి వినాయకులను అందజేయడమే కాక వివిధ సేవా కార్యక్రమాలతో ప్రజల మధ్య ఉన్నామని తెలిపారు. ఇక ముందు మా డివిజన్ ప్రజల ఆశీస్సులతో ప్రజలకు సేవ చేయడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష రాజకీయాలలోకి వస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా కృషి చేస్తాననిబీ సందర్భంగా తెలిపారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను మంజూరు చేయించడంలో నా వంతుగా కృషి చేస్తానని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రజా సేవ చేయడానికి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన కర్రె పావనిని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పెట్టిన రాజకీయ భిక్షతో ఎదిగిన 63వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కు సరైన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతీ హామీ నెరవేరుస్తున్నామని, ఎన్ని కష్టాలు ఎదురైనా ప్రజలపై భారం పడకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. మీరంతా ఒక శక్తిగా మీ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి కృషి చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో ప్రతి పేద వాడికి కాంగ్రెస్ పార్టీ లబ్ధి చేకూరుతుందన్నారు.ఇంత పెద్ద సంఖ్యలో కర్రె పావని ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడానికి రావడం సంతోషకరమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజక వర్గ అసెంబ్లీ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. ఈ దేశంలో మొట్టమొదటి నిజాయితీ గల ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్న రేవంత్ రెడ్డికి అండగా ఉంటూ, వారి నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో బాగస్వాములు కావడం మీ అదృష్టమని, 63వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడంలో కర్రె పావని విశేష కృషి చేస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ అందరికీ సముచిత గౌరవం ఇస్తుందని, ఇక్కడ ఎవరు ఎవరికి పోటీ కాదని, టికెట్ రానివారికి నామినేటెడ్ పదవి ద్వారా గౌరవం కల్పిస్తుందని స్పష్టం చేశారు. టికెట్ వచ్చిన అభ్యర్థులు ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలతో సమన్వయం కావాలని, కార్పొరేషన్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా పనిచేయాలని కోరారు. గత పదేళ్లలో బిజెపి, బీఆరస్ చరిత్రలో లేనివిధంగా అవినీతి, అక్రమాలు, దౌర్జన్యం, భూమాఫియాను ప్రోత్సహించారన్నారు. స్మార్ట్ సిటీలో అవినీతి చేసి జైలుకు వెళ్లిన సంఘటనలు ప్రజల అర్థం చేసుకోవాలని అన్నారు.

## బాలల హక్కులు, చట్టాలపై విస్తృత అవగాహన కల్పించాలి

- సర్పంచుల శిక్షణలో బాలల హక్కుల అంశాన్ని చేర్చాలి
- బాలల హక్కుల కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి





**కరీంనగర్ ప్రతినిధి:-** బాలల హక్కులు, చట్టాలపై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి అన్నారు. తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీతాదయాకర్ రెడ్డితో పాటు కమిషన్ సభ్యులు మర్రిపల్లి చందన, బి.అపర్ణ, గోగుల సరిత, ప్రేమలతా అగర్వాల్, బి.వచన్ కుమార్ శుక్రవారం కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని పిల్లల వార్డు, ఎనసీ కేంద్రం, మాతా శిశు కౌన్సిలింగ్ సెంటర్లను సందర్శించారు. చింతకుంట అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న శుక్రవారం సభకు కమిషన్ సభ్యులు హాజరయ్యారు. కరీంనగర్ సఖి కేంద్రం, సప్తగిరి కాలనీలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని, ప్రభుత్వ అంధుల, బధిరుల ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. చింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రేకుర్తిలోని మైనారిటీ వెల్ఫేర్ స్కూల్ పరిశీలించారు.అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ కేంద్రంలో తల్లిపాల బ్యాంకు అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అంధులు, బధిరుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు తమకు రావలసిన దివ్యాంగుల పింఛను కోసం వారి వారి గ్రామాలకు వెళ్లకుండా ఇక్కడే పింఛన్ పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు పెరగడం మంచి విషయమని తెలిపారు. అయితే సిజేరియన్ శాతాన్ని సాధ్యమైన మేరకు తగ్గించాలన్నారు. అన్ని పాఠశాలల్లో రోడ్డు భద్రత అంశాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. రానున్న వేసవి దృష్ట్యా ప్రతి అంగన్వాడి కేంద్రంలో విద్యుత్ సరఫరా తప్పనిసరి చేయాలని, పాఠశాలలు, అంగన్వాడీలు, హాస్టళ్లకు దోమల నియంత్రణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో వలస కార్మికుల పిల్లలకు ప్రత్యేక తరగతులు నిర్వహించటం మంచి విషయమని, క్షేత్రస్థాయిలో మరింత మందిని గుర్తించి ఈ స్కూళ్లలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలు లేని దంపతులు, రక్తసంబంధీకులనుండి దత్తత తీసుకునే వారికి చట్టబద్ధమైన దత్తతపై అవగాహన కల్పించాలని అన్నారు. సఖి కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న వారికి మహిళా చట్టాల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా బాలల హక్కుల చట్టాల గురించి వివరించాలని, అవసరమైతే బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులను శిక్షణకు ఆహ్వానించాలని తెలిపారు.

ఈ సమావేశంలో సిడబ్ల్యుసి చైర్పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి, డిసిపిఓ పర్వీన్, విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, డిహెచడబ్ల్యూ కోఆర్డినేటర్ శ్రీలత, సఖి అడ్మిన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సూర్యుడు, కుజుడు కలిసి ఈ రాశుల నెత్తిన పాలు పోస్తున్నారు



గ్రహాలు సంచారం చేసే సమయంలో కొన్ని యోగాలు ఏర్పడతాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో అరుదైన గ్రహాల సంయోగం జరగనుంది. దీనివల్ల కొన్ని రాశులవారికి సంపద కలిసిరానుంది. సూర్యుడు, కుజుడు కలిసి ఒకే రాశిలో సంచారం చేయనున్నారు. దీనివల్ల చాలా ధైర్యంగా అన్ని పనులు పూర్తిచేయగలిగే సామర్థ్యాన్ని కొన్ని రాశులవారు సంపాదించుకుంటారని జ్యోతిష్య పండితులు తెలియజేస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం సూర్యుడికి 'అర్ఘ్యం' సమర్పించడం వల్ల మంచి జరుగుతుంది.

ఎప్పటి నుంచో కల కంటున్న సొంతిల్లును నిర్మించుకునే దిశగా ముందడుగు వేస్తారు. పోటీ పరీక్షలకు, సాధారణ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఇది బాగా కలిసివచ్చే సమయం. కొత్తగా బాధ్యతలను ఉద్యోగస్థులు చేపడతారు. ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ఆత్మవిశ్వాసంతో పనులు పూర్తిచేస్తారు.

సింహ రాశిప్రభుత్వ పనుల్లో ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోతాయి. ఇబ్బందులుండవు. అదృష్టం కలిసివచ్చు అతి పెద్ద విజయాన్ని నమోదు చేస్తారు. సమాజంలో గౌరవం పెరుగుతుంది. కీర్తి ప్రతిష్టలు కలుగుతాయి.మిథున రాశికంపెనీలు స్థాపించినవారు భారీ లాభాలను ఆర్జిస్తారు. ఉద్యోగస్థులకు వారి కార్యాలయాల్లో క్రియేటివిటీని పై అధికారులు గుర్తిస్తారు. అదృష్టం తోడుంటుంది. పెళ్లి కానివారికి పెళ్లి జరుగుతుంది. ప్రేమలో ఉన్నవారు పెళ్లి బంధంతో ఒకటవుతారు. సంతోషంగా ఉంటారు. ప్రతి నిర్ణయాన్ని ఎంతో ఆలోచించి తీసుకోవాలి.

తులా రాశి

కఠినమైన నిర్ణయాలు కూడా చాలా సులభంగా తీసుకుంటారు. అన్ని పనుల్లో ఈ రాశివారు విజయాలను అందుకుంటారు. అదృష్టం తోడుండటంతో డబ్బుకు ఎటువంటి లోటు ఉండదు. ఆర్థికంగా బలవంతులవుతారు. అందరికీ సాయం చేయగలిగే స్థాయికి చేరుకుంటారు. కష్టానికి తగిన ప్రతిఫలం దక్కుతుంది.

## బెల్లంపల్లి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు

- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులకు శంకుస్థాపన
- ఎమ్మెల్యే గడ్డం వినోద్, కుమార్ దీపక్



**బెల్లంపల్లి :**బెల్లంపల్లి పట్టణ రూపురేఖలను మార్చేలా విద్యాభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అన్ని విధాలుగా కృషి చేస్తానని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు.రూ.200 కోట్ల వ్యయంతో బెల్లంపల్లి పట్టణంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే గడ్డం వినోద్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, సబ్ కలెక్టర్ మనోజ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్గం సహకారంతో బెల్లంపల్లికి ఈ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ పాఠశాల నిర్మాణంతో అంతర్జాతీయ ప్రమా ణాలతో 2,560 మంది విద్యా ర్థులకు నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని అన్నారు. ఏడాదిన్నర కాలంలో పాఠశాల భవనాన్ని పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటానని, రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని స్వయంగా బెల్లంపల్లికి ఆహ్వానించి ఆయన చేతుల మీదుగా పాఠశాలను ప్రారంభిస్తానని ఎమ్మెల్యే గడ్డం వినోద్ ధీమా వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, హాయిగా ఉండే వాతావరణంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం జరగడం ఈ ప్రాంత విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు మార్గం వేస్తుందన్నారు. బెల్లంపల్లి వంటి వెనుకబడిన ప్రాంతాల్లో విద్యాసంస్థల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఇటీవల నెలల్లో జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మూడు శాతం పెరగడం గర్వకారణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న విద్యాభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని, ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు.మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ మాట్లాడుతూ, బొగ్గు గని కార్మికులు, కష్టపడి పనిచేసే రైతులకు నిలయమైన బెల్లంపల్లి పట్టణంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేయించిన ముఖ్యమంత్రికి, అందుకు కృషి చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని అన్నారు. విద్య ద్వారానే భవిష్యత్తు, క్రమశిక్షణ, సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, విశ్వసముద్ర కంపెనీ జనరల్ మేనేజర్ మహీధర్, టీజీడబ్ల్యూడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్, ఏసీపీ ఏ.రవికుమార్, జిల్లా విద్యాధికారి యాదయ్య, కాంగ్రెస్ నాయకులు ముచ్చర్ల మల్లయ్య, మత్తమారి సూరిబాబు, ఎండీ నిజాముద్దీన్, నాతరి స్వామి, చిలుముల శంకర్, దావ రమేష్ బాబు, మాధవరపు నర్సింగరావు, ఎండీ ఈసా, నెల్లి రమేష్, ఎంఈవో పోచయ్య, టీయూ డబ్ల్యూడీసీ అసిస్టెంట్ ఇంజనీర్ గుండేటి వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఖచ్చితంగా అమలు చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్.**





**మంచిర్యాల,జనవరి 23,** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అధికారులకు అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని శిక్షణలో నేర్చుకున్న అంశాలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రత్యేక ఎన్నికల అధికారి శంకర్ తో కలిసి ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భం గా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని, ఎన్నికల ప్రక్రియ నామినేషన్ దశ నుండి ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, రిటర్నింగ్ అధికారుల హ్యాండ్?బుక్ ప్రకారం పారదర్శకంగా, నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని తెలిపారు. శిక్షణలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పరిపాలనా వ్యవస్థ,పోలింగ్ కేంద్రాల ఏర్పాటు,పోలింగ్ సిబ్బంది నియా మకం, విధులు, ఎన్నికల సామగ్రి లభ్యత, పంపిణీ, ఎన్నికల నోటిఫికేషన్ జారీ, ఓటరు జాబితా ప్రదర్శన, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ, ఎన్నికల గుర్తుల కేటాయింపు, ప్రచార కాల పరిమితు లు, పోలింగ్ ఏర్పాట్లు, పోలింగ్ రోజు విధులు, బ్యాలెట్ బాక్సుల మూసివేత, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన, ఎన్నికల ఖర్చుల పరిశీలనపై సమగ్ర అవగాహన కల్పించడం జరుగు తుందని తెలిపారు.నామినేషన్ ప్రక్రియలో పోస్టల్ బ్యాలెట్లు, ఫారం--ఎ, ఫారం--బి, కుల ధృవీకరణ పత్రాలు, డిపాజిట్ రాయితీలు, అభ్యర్థులు సమర్పించవలసిన ఒరిజినల్ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలని, నామినేషన్‌కు సంబంధించిన లోపాలు, తిరస్కరణలుఎన్నికల నిబంధనల ప్రకారం స్పష్టంగా చేపట్టాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ కోసం సి.సి. కెమెరా లు ఏర్పాటు చేయాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించాలని, హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లతో సమన్వయం పాటిస్తూ చెక్?లిస్ట్?ను తప్పనిసరిగా అనుసరించాలని అధికారులకు సూచించారు. పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు విధులు, బ్యాలెట్ పేపర్లు, ఎన్నికల గుర్తుల కేటాయింపు, అభ్యర్థులు ఫారం--ఎ, ఫారం--బి, ఒరిజినల్ పత్రాలు సమర్పించాల్సిన అంశాలపై వివరించారు.ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ప్రతి ఒక్కరికీ తప్పని సరిగా శిక్షణ అందించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల నిర్వహణ సమయంలో సైతం సంబంధిత శాఖల పనులు యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం లో జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**జనవరి 28 నుంచి 31 వరకు జాతర నిర్వహణ**
**మిని మేడారంగా సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ**
**గోదావరిఖని జాతర స్థలాన్ని ఎమ్మెల్యే తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**గోదావరిఖని :**సమ్మక్క సారలమ్మ జాతరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి గోదావరిఖని సమక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జనవరి 28 నుంచి 31 వరకు నిర్వహించే సమక్క సారలమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లను చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతరకు అధిక సంఖ్యలో భక్తులు రానున్నారని, 8 నుంచి 10 లక్షల వరకు భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.సింగరేణి సంస్థ దాదాపు 7 నుంచి 8 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతరకు అవసరమైన ఏర్పాట్లు చేసిందని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా మరో 2 కోట్ల రూపాయలను జాతర కోసం ఖర్చు చేశామని అన్నారు. భక్తుల వాహనాలకు సంబంధించిన పార్కింగ్ నుంచి మళ్లీ తిరిగి వెళ్లే వరకు అవసరమైన ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా చేశామని అన్నారు.జాతర నిర్వహణకు సంబంధించి సింగరేణి, ఎన్టిపిసి,మున్సిపాలిటీ అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతరను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జాతర సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత కల్పించే అదనపు కార్మికులను ఏర్పాటు చేశామని అన్నారు.గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేసే వారికి అవసరమైన షవర్స్, మహిళలు బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జాతర జరుగు నాలుగు రోజులు వైద్య సిబ్బంది అవసరమైన మందులు తోపాటు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తారని, గజ ఈత గాళ్లను అందుబాటులో పెట్టుకున్నామని అన్నారు.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,పారిశ్రామిక ప్రాంతం లో ప్రతి ఇంటి నుంచి పెద్ద ఎత్తున సమ్మక్క సారలమ్మ జాతర జరుపుకుంటామని అన్నారు. ప్రజలకు మంచి ఆధ్యాత్మిక కేంద్రంగా సమ్మక్క సారలమ్మ జాతర అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రస్తుతం బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. జాతర నిర్వహణకు సంబంధించి కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకున్నామని , సీసీ కెమెరాలతో కూడిన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గోలివాడ ప్రాంతంలో కూడా 3 కోట్ల రూపాయలు ఖర్చు చేసి జాతరకు ఏర్పాట్లు చేశామని ఎమ్మెల్యే తెలిపారు.5 నుంచి 6 లక్షల మంది పైగా భక్తులు గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేసి అమ్మవార్లను దర్శించుకుంటారని,2వ మేడారం గా గోదావరిఖని పేరుగాంచిందని ఎమ్మెల్యే తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతరలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి గోదావరి నదిలో పుణ్యస్నానం చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.పాలకుర్తి మండలం ఫర్టిలైజర్ సిటీ లోని జడ్పీ స్కూల్ ను కలెక్టర్ పరిశీలించి అక్కడ చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.అంతకు ముందు పాలకుర్తి మండలం ఈసల తక్కలపల్లి లోని సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సింగరేణి ఆర్జి 1 జిఎం లలిత్, దేవదాయ శాఖ కమిషనర్ , గోదావరిఖని జాతర కమిటీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి విమల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**చెన్నూర్ :**జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేటలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యావ్యవస్థను పటిష్టం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో అభివృద్ధి పనులు చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో డిగ్రీ కళాశాలలో చేపట్టిన పనులను వేగవంతం చేయాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో నిర్మితమవుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాల, పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు, అభివృద్ధి పనులు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.కోటపల్లి మండల కేంద్రంలోని ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులకు సకల వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మధ్యాహ్నం భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు. 10వ తరగతి గదిని సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాసర ఆలయంలో అలరించిన సంగీత కచేరి

**108 కళాకారులతో సామూహిక వీణ వాయిద్యం**
**బాసర అమ్మవారికి "కళార్చన"**



**( బాసర ) :**నిర్మల్ జిల్లా:- భారతదేశంలోని పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలక్షేత్రంలో శుక్రవారం అమ్మవారి పుట్టినరోజు శుభ సందర్భంగా వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని పోతరాజు జయలక్ష్మి త్యాగరాజ మ్యూజిక్ కళాశాల శ్రీ భక్తరామదాస్ మ్యూజిక్ కళాశాలలో ప్రముఖ వీణా అధ్యాపకురాలిగా సేవలందిస్తూ, తమ సంగీత సాధనతో అనేక మంది ప్రతిభావంతమైన శిష్యులను తీర్చిదిద్దారు. వీణా విద్యలో వారికి ఉన్న అపారమైన అనుభవం, నిబద్ధత, అంకితభావం వల్ల ఎంతో మంది శిష్యులు నేడు వీణా విద్వాంసులుగా ఎదిగి సంగీత లోకంలో తమ ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు.అటువంటి విశిష్ట కళాకారిణి అయిన జయలక్ష్మి ఎన్నో ప్రతిష్టాత్మక వీణా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి, అనేక పురస్కారాలు, ప్రముఖుల మన్ననలు, ప్రశంసలు అందుకున్నారు.ఈ నేపథ్యంలో వసంత పంచమి సందర్భముగా మన బాసర క్షేత్రంలో వారి శిష్యబృందం చేత అమ్మవారికి అంకితంగా "కచ్ఛపి అష్టోత్ర వీణా స్వరార్చన"ను ఇది భక్తి, సంగీతం, ఆధ్యాత్మికతల సమ్మేళనంగా నిలిచే దివ్యమైన కార్యక్రమంగా ఒకేసారి సామూహికంగా 108 మంది కళాకారులు తమ వీణ వైద్యంతో కలమ్మ తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి కి కళాశాల రూపంలో సమర్పించారు. దీనితో భక్తులతో పాటు శుక్రవారం మంచి ముహూర్తం అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా కార్యక్రమాన్ని చూసి భక్తులు మంత్రముగ్ధులయ్యారు.ఈటువంటి అపూర్వమైన వీణానాదాన్ని ఆస్వాదించి భక్తులు చూస్తూ సాక్షాత్తు సరస్వతి దేవి వీణ వాయిస్తున్నట్టుగా అమ్మవారి రూపంలో కళాకారులు కనబడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారిని అంజన్నదేవి ఏఈఓ సుదర్శన్ గౌడ్ ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వివేకానంద హై స్కూల్ ఘనంగా వసంత పంచమి మహోత్సవం






**నిర్మల్ జిల్లా ప్రతినిధి//** సారంగాపూర్ మండల కేంద్రంలో వివేకానంద హై స్కూల్లో వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవి పూజ,నూతన విద్యార్థులు అక్షరాభ్యాసము వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ సముద్రాల గీత , ప్రిన్సిపాల్ విమల మరియు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతనంగా గెలుపొందిన సర్పంచ్ ఎజాజుద్దీన్ కు జమీఅత్ ఉల్ ఉలేమా తరుపున సన్మానం



**ముధోల్:జనవరి 23:** తెలంగాణలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో మేజర్ గ్రామపంచాయతీ ముధోల్ సర్పంచ్ గా ఎన్నికైన ఎజాజుద్దీన్ ను జమీఅత్ ఉల్ ఉలేమా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పీర్ ఖలీఫ్ అహ్మద్ సాబిర్ మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ హాఫిజ్ ఇమామ్ మూస ఆజం ఇబ్రహీమీ తదితరులు ఘనంగా సన్మానించారు దీర్ఘాయుష్యాలతో నిరంతరం ప్రజలకు సేవ చేస్తూ కుల మతాలకు అతీతంగా సోదర భావంతో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల మనసు గెలుచుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముఫ్తీ అబ్దుల్ గని ఖాస్మి ముధోల్ అధ్యక్షులు హాఫీజ్ అబ్దుల్ ఖవి హాఫిజ్ ఉస్మాన్ ఖాన్ ముఫ్తీ రయీస్ సయ్యద్ ఉవేస్ తదితరులు పాల్గొన్నారు

# వల్భాపూర్ గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**లబ్ధిదారులకు 74,500 విలువైన చెక్కులు అందజేత**



**ఎల్కతుర్తి జనవరి 23** ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కట్కూరి గౌతమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి తిరుపతిరావుకు 60,000, పంచనేని ప్రశాంత్ రావుకు 14,500 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. పేదలు, అవసరాల్లో ఉన్నవారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా మారుతోందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిష్టారావు, రత్నాకర్ రావు, ముక్క ఐలయ్య, రామారావు, అంబాల రంజాన్, రఘునాథం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పిల్లల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**నస్పూర్ :**ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మ రావ, జిల్లా మేనేజర్ శ్రీకళ, మండల విద్యాధికారులతో ప్రధానమంత్రి పోషణ్ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలని, వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. జిల్లాలోని 747 పాఠశాలలో చదువుతున్న 37 వేల 749 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం క్రింద మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించడంతో పాటు రోజు విడిచి రోజు కోడిగుడ్డు అందించడం జరుగుతుందని తెలిపారు. 1 నుండి 8వ తరగతి విద్యార్థులకు సంబంధించిన మధ్యాహ్న భోజన పథకం చెల్లింపులు డిసెంబర్ - 2025 వరకు జరిగాయని, మిగతా పెండింగ్ లో ఉన్న బిల్లులు త్వరలోనే చెల్లించడం జరుగుతుందని, పథకానికి సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు సమర్పించాలని తెలిపారు. జిల్లాలో దాదాపు 72 శాతం విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకం కింద లబ్ధి పొందుతున్నారని, 100 శాతం విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 11 శాతం పాఠశాలలలో మాత్రమే కిచెన్ గార్డెన్స్ అందుబాటులో ఉన్నాయని, పాఠశాలలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో కిచెన్ గార్డెన్స్ (స్కూల్ న్యూట్రిషన్ గార్డెన్) ఏర్పాటు చేసేలా కృషి చేయాలని తెలిపారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజన పథకం సంబంధిత రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, ఆహారాన్ని వేడి వేడిగా విద్యార్థులకు అందించాలని తెలిపారు. జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు తమ పరిధిలోని పాఠశాలను సందర్శిస్తూ మధ్యాహ్నం భోజన పథకం నిర్వహణపై పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వంటశాలల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు తరచుగా వైద్య పరీక్షలు చేయాలని, ఎత్తు, బరువు, కొలతలు సేకరించి స్టూడెంట్ హెల్త్ కార్డు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. వంట మనుషులు, సహాయకులు వంట చేసే సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వంట చేయడానికి నాణ్యమైన సామాగ్రి, తాజా కూరగాయలను వినియోగించాలని తెలిపారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వడ్డించే ఆహారం నాణ్యత, పోషక ప్రమాణాలను పరీక్షించాలని తెలిపారు. పాఠశాలలకు నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని, పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమానికి సమగ్ర శిక్ష అభియాన్ నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. కె.జి.బి.వి.లు, ఆశ్రమ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సాధించాలని, ఉపాధ్యాయుల పనితీరును సమీక్షించాలని, ముందస్తు సమాచారం లేకుండా విధులకు గైర్హాజరు అయిన ఉపాధ్యాయులకు షో కాజ్ నోటీసులు జారీచేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లెమోని గూడలో గృహ సమస్యలు పరిష్కరిస్తాం: ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి



**వికారాబాద్ జిల్లా జనవరి 24** పరిగి మునిసిపాలిటీ పరిధిలోని మల్లెమోని గూడ ప్రాంతానికి సమీపంలో 16 ఎకరాలలో ఉన్న శాఖపూర్ గ్రామాన్ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.??పరిగి మునిసిపాలిటీ పరిధిలోని మల్లెమోని గూడలో కుటుంబాల సంఖ్య గణనీయంగా పెరిగి జనాభా రోజు రోజుకు అధికమవుతుండటంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే టి ఆర్ ఆర్ తెలిపారు.ఈ ప్రాంతానికి సమీపంలో 16 ఎకరాలలో ఉన్న శాఖపూర్ గ్రామాన్ని "రాజీవ్ గాంధీ నగర్"గా నామకరణం చస్తున్నట్లు ఆయన ప్రకటించారు. మల్లెమోని గూడలో ఒకే ఇంట్లో రెండు నుంచి మూడు కుటుంబాలు నివసిస్తూ ఇబ్బందులు పడుతున్న అర్హులైన కుటుంబాలందరికీ రాజీవ్ గాంధీ నగర్‌లో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి,కొత్తగా ఇళ్లు నిర్మించి అందజేస్తామని హామీ ఇచ్చారు.గతంలో మీర్జాపూర్ సమీపంలో సోనియా గాంధీ నగర్, మన్నెగూడలో వైయస్సార్ నగర్, కండ్లపల్లి వద్ద రాజీవ్ గాంధీ నగర్?లను నిర్మించి పేదలకు నివాస సౌకర్యం కల్పించినట్లు ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి గుర్తు చేశారు ఇలా పేదలకు ఏ సౌకర్యం కావాలన్నా ముందుండి చేస్తానని చెప్తున్నాడు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి యువజన నాయకులు పాల్గొనడం జరిగింది..

# నూతన బోరు మోటర్‌ను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే



**వికారాబాద్ జిల్లా జనవరి 24:**పరిగి మున్సిపాలిటీ పరిధిలోని మల్లెమోని గూడలో ప్రజలకు తాగునీటి సౌకర్యం అందించేందుకు కొత్త బోరు మోటర్?ను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఎవరికి ఎక్కడ ఏ సమస్య ఉన్న అతి తొందరలో సమస్యను పూర్తి చేస్తానని చెబుతున్నాను మంచినీరు సమస్య ముఖ్యంగా ఎక్కడ ఉన్న నా దృష్టికి వచ్చిన ఏంబడే దాని వెంటనే నెరవేరుస్తానని చెబుతున్నాను మున్సిపాలిటీ పరిధిలో ఇంకా ఏ సమస్యలు ఉన్న వాటినన్నిటిని కూడా తొందరలే పరిష్కరిస్తానని చెప్తున్నాను ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన నాయకులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ఎర్రగడ్డ పల్లిలో సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి



**వికారాబాద్ జిల్లా జనవరి 24** పరిగి మునిసిపాలిటీ పరిధిలోని ఎర్రగడ్డ పల్లిలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి ఆర్ ఆర్ మాట్లాడుతూ... మునిసిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన నాయకులు పాల్గొన్నారు

# సుభాష్ చంద్రబోస్ సేవలు చిరస్మరణీయం

**పేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి.**



**నారాయణఖేడ్ డివిజన్ పెద్ద శంకరంపేట.** నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర సమయంలో చేసిన సేవలు చిరస్మరణీయమని పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం నేతాజీ జయంతి పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పేట ఎస ప్రవీణ్ రెడ్డి తో పాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఆర్ వి ఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు గంగారెడ్డి తో పాటు పలువురు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ సమయంలో ఆజాద్ హిందు ఫౌజ్ అనే సంస్థను ఏర్పాటుచేసిన ఘనత నేతాజీ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్. నాయకులు రాజన్ గౌడ్. నరసింహాచారి హరికిషన్ ఆర్ వి ఎస్ సంస్థ అధ్యక్షుడు గంగారెడ్డి బాధ్యులు సంగమేశ్వర్ మైసయ్య నాగరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేటలో జాతీయ ఓటర్ దినోత్సవ ప్రతిజ్ఞ



**నారాయణఖేడ్ డివిజన్ పెద్ద శంకరంపేట్.** జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా పెద్ద శంకరంపేట లోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది. ఆయా శాఖల అధికారులు ప్రతిజ్ఞ చేశారు. వసంత పంచమి సందర్భంగా పేట ఎంపీడీవో రామోజీ పల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం శివాయ పల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఈజిఎస్ అధికారులు నవాజుద్దీన్. టి ఏ లు ఫీల్డ్ అసిస్టెంట్లు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఇప్పటి వరకు ఆపరేషన్ స్మైల్-XII లో భాగంగా 106 మంది పిల్లల రక్షణ - వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్




**వికారాబాద్ జిల్లా జనవరి 24:**వికారాబాద్ జిల్లాలో బాలల రక్షణ మరియు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం చేపట్టిన "ఆపరేషన్ స్మైల్-XII" కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాయి. ఈ స్పెషల్ డ్రైవ్?లో ఇప్పటివరకు మొత్తం 106 మంది పిల్లలను రక్షించడం జరిగిందని, ఇందులో 90 మంది బాలురు, 16 మంది బాలికలు ఉన్నారని ఎస్పీ తెలిపారు.ముఖ్యంగా జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన కుటుంబాలకు చెందిన పిల్లలను కూడా ఈ ఆపరేషన్ ద్వారా గుర్తించడం జరిగింది. ఇలా రక్షించిన వారిలో బీహార్ నుండి 05, రాజస్థాన్ నుండి 02, ఆంధ్రప్రదేశ్ నుండి 01, పశ్చిమ బెంగాల్ నుండి 01, జార్ఖండ్ నుండి 01 మరియు కర్ణాటక నుండి 01 చొప్పున పిల్లలు ఉన్నారు.వీరిని వారి తల్లిదండ్రుల చెంతకు లేదా సంరక్షణాలయాలకు చేర్చడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉన్న ఇటుక బట్టీలు, బేకరీలు, హోటళ్లు మరియు ఇతర వాణిజ్య సముదాయాలలో తనిఖీలు నిర్వహించి, అక్కడ వెట్టిచాకిరి చేస్తున్న పిల్లలకు విముక్తి కల్పించారు. చదువుకోవాల్సిన వయసులో పిల్లలతో పనులు చేయించడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు అతిక్రమించి పిల్లలను పనిలో పెట్టుకున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ హెచ్చరించారు. ఈ క్రమంలో ఇప్పటివరకు బాధ్యులైన యజమానులపై మొత్తం 23 ఎఫ్.ఐ.ఆర్ (FIRs) లను నమోదు చేయడం జరిగిందని స్పష్టం చేశారు.పిల్లల భవిష్యత్తు బడిలోనే ఉందని, వారి బాల్యాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని ఎస్పీ గారు పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా పిల్లలు పని చేస్తూ కనిపిస్తే లేదా బాలల హక్కులకు భంగం వాటిల్లే ఘటనలు దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు సమాచారం అందించాలని ప్రజలకు తెలిపారు.

# పేట మండలంలో సామూహిక అక్షరాభ్యాసం





**నారాయణఖేడ్ డివిజన్ పెద్ద శంకరంపేట్.** వసంత పంచమి పండగ పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ తోపాటు పలు ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడి కేంద్రాలలో శుక్రవారం చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేయడంతో పాటు పాఠశాలలో హోమం నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు తమ చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యా కమిటీ సభ్యులుమాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్. పాఠశాల అధ్యక్షుడు దాదిగారి గంగాధర్. ప్రధానాచార్యులు లక్ష్మీనారాయణ ఆర్ఎస్ఎస్ బాధ్యులు ప్రబంధకారిణి సభ్యులు ఆచార్యులు జైహింద్ రెడ్డి సీతారామారావు శ్రీనివాస్ జంగం రాఘవులు పున్నయ్య రవి వర్మ గాండ్ల సంగమేశ్వర్. అధిక సంఖ్యలో మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో పేదల సొంతింటి కల నెరవేరుతుంది

**నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి**





**నారాయణఖే డివిజన్ పెద్ద శంకరంపేట** రాష్ట్రంలోని పేదల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఆకోవలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జోరుగా సాగుతుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు శుక్రవారం ఎమ్మెల్యే నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లోని మబ్బుల్ అంజమ్మ శంకరమ్మ ల ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చాలని ఉద్దేశంలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన బహు పేదలందరికీ ఐదు లక్షల చొప్పున అందివ్వడం జరుగుతుందని దానిని అందరూ సద్వినియోగం చేసుకొని ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు వాస్తవ రూపం దాలుస్తున్నాయన్నారు గత బిఆర?స్ ప్రభుత్వంలో నారాయణఖే నియోజకవర్గానికి డబుల్ బెడ్ రూములు ఇల్లు కూడా మంజూరు కానీ విషయాన్ని గుర్తు చేశారు నారాయణఖేడ్ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని కొన్ని నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహప్రవేశం జరుగుతుండగా మరికొన్ని వివిధ నిర్మాణా దశల్లో ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు ఐదు లక్షల రూపాయలు మాత్రమే కాకుండా తక్కువ ధరకే నాణ్యమైన ఇసుకను కూడా ప్రభుత్వం అందిస్తుందని అందరూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో కృషి చేస్తున్న ప్రభుత్వాధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు హౌసింగ్ శాఖ అధికారులు అందరికీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, తాహిర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పండరి రెడ్డి,రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ లు,షారుఖాన్,చిల పల్లి గోపాల్ రెడ్డి,వహీద్,స్థానిక పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రభుత్వాధికారులు హౌసింగ్ అధికారులు పట్టణ పెద్దలు ప్రజలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం: ఎమ్మెల్యే టి ఆర్ ఆర్











**వికారాబాద్ జిల్లా జనవరి 24** పరిగి మునిసిపాలిటీ పరిధిలోని విద్యారణ్యపూరి (తుంకుల్ గడ్డ)లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల శిక్షణ తరగతుల కార్యక్రమా నికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా అధికారులు,ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గ్రామాల అభివృద్ధిలో సర్పంచు పాత్ర కీలకమని,ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేసి ప్రజలకు పూర్తి స్థాయిలో అందేలా కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్య, తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు.ఎన్నికలు ముగిశాయి, ఇకపై రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధే ఏకైక ఎజెండాగా ముందుకు సాగాలి. వార్డు సభ్యులను, ప్రజలను సమన్వయం చేసుకుం టూ ముందుకు వెళ్లాలి. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అవసరమైన నిధుల మంజూరులో నా పూర్తి సహకారం ఉంటుంది.ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ, సి.సి. రోడ్లు,నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి.పరిగి నియోజకవర్గం లోని పంచాయతీలు రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలి అని ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. గ్రామాలలో వీధిలైట్లు మంచినీటి సౌకర్యం ముందుండి వీటన్నిటిని చేయాలని చెప్పాడు ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ గవర్నమెంట్ ఆఫీసర్స్ వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు

# బంగ్లాదేశ్ విషయంలో జైషా సంప్రదింపులు



2026 పురుషుల టీ20 ప్రపంచ కప్ కోసం బంగ్లాదేశ్ జట్టు భారత్‌లో పర్యటించకుంటే అంతర్జాతీయ క్రికెట్ మండలి చైర్మన్ జై షా కఠిన చర్యలు తీసుకునే ఆలోచనలో ఉన్నారని ఐసీసీ వర్గాలు తెలిపాయి. ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకునే విషయంపై ఐసీసీ చైర్మన్ దుబాయ్ వేదికగా సంప్రదింపులు జరుపుతున్నట్లు వివరించాయి. బంగ్లాలో హిందువులపై నేరాలు పెరిగిన వేళ బీసీసీఐ సూచనతో ఇటీవల బంగ్లా పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను ఐపీఎల్ 2026 జట్టు నుంచి కేకేఆర్ తొలగించింది. అప్పటినుంచి భారత్‌పై బీసీబీ అక్కసు పెంచుకుంది. తమ ఆటగాళ్లకు భద్రతాపరమైన సమస్యలు ఉన్నాయనీ టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లను భారత్ వెలుపల శ్రీలంకలో నిర్వహించాలని కోరగా ఐసీసీ ఆ అభ్యర్థనను తిరస్కరించింది. భారత్‌లో బంగ్లా జట్టు, మ్యాచ్ వేదికలకు బీసీబీ చెప్పినట్లు ఎలాంటి ముప్పు గుర్తించలేదని ఐసీసీ పేర్కొంది. ఐసిసి విజ్ఞప్తిని తిరస్కరించిన తర్వాత స్పందించిన బీసీబీ చీఫ్ అమినుల్ ఇస్లాం భారత్‌లో ఆడలేమని మరోసారి తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలో ఐసీసీ చీఫ్ జైషా నిర్ణయం ఏ నిర్ణయం తీసుకుంటారోన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది.

# రోహిత్ ఖాతాలో మరో అరుదైన ఘనత!

భారత క్రికెట్ దిగ్గజం, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ కీర్తికిరీటంలో మరో అరుదైన మైలురాయి చేరింది. ముంబైలోని అజింక్య డీవై పాటిల్ యూనివర్సిటీ తమ 10 స్నాతకోత్సవ వేడుకల్లో భాగంగా రోహిత్ శర్మకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. క్రికెట్ రంగానికి ఆయన చేసిన అసమాన సేవలు, అద్భుతమైన నాయకత్వ పటిమను గుర్తిస్తూ విశ్వవిద్యాలయం ఈ గౌరవాన్ని అందించింది. యూనివర్సిటీ ప్రెసిడెంట్, ఛాన్సలర్ డాక్టర్ అజింక్య డీవై పాటిల్ సమక్షంలో ఈ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఒక ప్రకటన విడుదల చేస్తూ.. 'అభిమానులు ఆయనను క్రికెట్ 'హిట్‌మ్యాన్'గా పిలుచుకుంటారు, కానీ ఈ రోజు రోహిత్ శర్మ జీవితంలో ఒక భిన్నమైన మైలురాయి. పట్టుదల, వ్యూహరచన వంటి విలువలకు రోహిత్ నిదర్శనం. 2026 గ్రాడ్యుయేటింగ్ విద్యార్థులకు ఆయన ప్రయాణం ఒక గొప్ప స్ఫూర్తి' అని పేర్కొంది. 38 ఏళ్ల రోహిత్ శర్మ ఇటీవలే టెస్టులు, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికినప్పటికీ.. వన్డే ఫార్మాట్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తూనే ఉన్నారు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ జట్టుకు ఐదు ఐపీఎల్ టైటిళ్లను అందించి, లీగ్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గా నిలిచారు. రోహిత్ నాయకత్వంలో టీమ్ ఇండియా 2024 టీ20 ప్రపంచ కప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీలను కైవసం చేసుకుని ప్రపంచ క్రికెట్‌లో ఆధిపత్యాన్ని చాటింది. విరాట్ కోహ్లీ తర్వాత కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన రోహిత్.. భారత వైట్ బాల్ క్రికెట్ శైలిని పూర్తిగా మార్చేశారు. జట్టులో దూకుడును పెంచడంతో పాటు ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. స్టేడియంలో ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా ప్రశాంతంగా ఉంటూ నిర్ణయాలు తీసుకోవడం రోహిత్ శర్మ ప్రత్యేకత. రోహిత్ శర్మకు ఈ డాక్టరేట్ దక్కడం పట్ల ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# భారత్‌కు రాకపోతే బంగ్లాదేశ్‌కు రూ.240 కోట్ల నష్టం!

భారత్ వేదికగా జరిగే ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో పాల్గొనబోమని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు(బీసీబీ)స్పష్టం చేసింది. తమ మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించాలని లేదంటే టోర్నీ నుంచి తప్పుకుంటామని తేల్చేసింది. భద్రత కారణాల దృష్ట్యా తమ జట్టును భారత్‌కు పంపే ప్రసక్తే లేదని బీసీబీ ప్రకటించింది. దాంతో బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్ బరిలోకి దిగేందుకు మార్గం సుగుమమైంది. త్వరలోనే ఈ వ్యవహారంపై ఐసీసీ అధికారిక ప్రకటన చేయనుంది. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అనాలోచిత నిర్ణయంతో ఆ దేశ క్రికెట్ మనుగడనే ప్రశ్నార్థకంగా మారింది. బంగ్లాదేశ్ ప్రభుత్వ ఒత్తిడితో తీసుకున్న ఈ నిర్ణయంతో బీసీబీకి భారీ ఆర్థిక నష్టం వాటిల్లనుంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్ తప్పుకుంటే ఆ దేశ బోర్డు రూ. 240 కోట్ల వరకు నష్టపోయే అవకాశం ఉంది. బంగ్లాదేశ్ కరెన్సీలో ఇది దాదాపు రూ.325 కోట్లతో సమానం. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఐసీసీ సభ్య దేశాలకు ఏటా ఇచ్చే ఆదాయ వాటాలో బంగ్లాదేశ్‌కు రావాల్సిన మొత్తాన్ని నిలిపేసే అవకాశాలు ఉన్నాయి. ఇది ఆదేశ క్రికెట్ బోర్డును స్తంభింపజేసే ప్రమాదం ఉంది. ఐసీసీ నుంచి రావాల్సిన బ్రాడ్ కాస్టింగ్ ఆదాయంలోని వాటాతో పాటు మొత్తం 60 శాతం ఆదాయాన్ని కోల్పోనుంది. ప్రపంచకప్ వంటి పెద్ద టోర్నీలను బహిష్కరిస్తే ఆ జట్టు స్పాన్సర్లు కూడా తప్పుకోనున్నారు. ఇది ఆ దేశ క్రికెట్ బోర్డు ఆర్థిక స్థితిని దెబ్బతీయనుంది. బంగ్లాదేశ్ తాజా నిర్ణయంతో ఆగస్ట్, సెప్టెంబర్‌లో భారత్‌తో జరగాల్సిన ద్వైపాక్షిక సిరీస్ కూడా రద్దు కానుంది. ఈ సిరీస్ ద్వారా బీసీబీకి బ్రాడ్ కాస్టింగ్ రైట్స్ ద్వారా భారీ ఆదాయం సమకూరే అవకాశం ఉండేది. ఇతర జట్లతో 10 మ్యాచ్‌లు ఆడటం ద్వారా వచ్చే ఆదాయం భారత్‌తో జరిగే ఒక సిరీస్‌లోనే లభిస్తుంది. ఇప్పుడు అది కూడా బంగ్లా క్రికెట్ బోర్డు కోల్పోనుంది. బంగ్లాదేశ్ ప్రభుత్వ క్రీడా సలహాదారుడు ఆసిఫ్ నస్రుల్ భారత్‌కు వెళ్లే ప్రసక్తే లేదని స్పష్టం చేశాడు. ఈ విషయమై మాజీ క్రికెటర్లు అతన్ని కలిసినా ప్రయోజనం లేకపోయింది. సీనియర్ ఆటగా÷-లెవరూ ఈ వ్యవహారంపై మాట్లాడటం లేదు. ముఖ్యంగా తమీమ్ ఇక్బాల్ వంటి గొప్ప ఆటగాళ్లకే గౌరవం దక్కని పరిస్థితుల్లో ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడటం సరికాదని వారు భావిస్తున్నారు. ప్రపంచకప్ ఆడకపోయినా.. ఆటగాళ్లక ు మ్యాచ్ ఫీజులు అందజేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. కానీ అంతర్జాతీయ స్థాయిలో ఆడే ఆటగాళ్లకు డబ్బు ఒక్కటే లక్ష్యం కాదు. ప్రపంచ వేదికపై తమ నైపుణ్యాలను నిరూపించుకోవడమే ముఖ్యం. ఈ క్రమంలోనే ప్రభుత్వ నిర్ణయంపై బంగ్లా ఆటగాళ్లు అసంతృప్తిగా ఉన్నారు. రాజకీయ కారణాలతో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తీసుకున్న నిర్ణయం .. ఆ దేశ క్రికెట్‌ను చాలా ఏళ్ల పాటు వెనక్కి నెట్టివేస్తుందని క్రికెట్ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.



# బుమ్రా, అక్షర్ పటేల్ ఆడటం లేదు

● టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్



ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టీ20లో టీమిండియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. డ్యూ ప్రభావం నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. ఈ మ్యాచ్ నుంచి బుమ్రాకు విశ్రాంతి కల్పించామని చెప్పిన సూర్య.. గాయంతో అక్షర్ పటేల్ దూరమయ్యాడని పేర్కొన్నాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. ఇక్కడ అప్పుడే మంచు కురుస్తోంది. మేం ఈ మధ్య కాలంలో లక్ష్యాన్ని ఛేజ్ చేయలేదు. అందుకే ఇప్పుడు ఛేజింగ్ చేయాలనుకుంటున్నాం. పిచ్ చూడటానికి బాగుంది. మేం ఆడే ప్రతీ మ్యాచ్‌లోనూ.. అన్ని విభాగాల్లో మెరుగవ్వడానికి ప్రయత్నిస్తున్నాం. ఈ మ్యాచ్‌లో కూడా అన్ని రంగాల్లో అలాగే రాణించడానికి ప్రయత్నిస్తాం. మా తుది జట్టులో రెండు మార్పులు జరిగాయి. అక్షర్ పటేల్‌కు గత మ్యాచ్‌లో గాయమైంది. బుమ్రాకు ఈ మ్యాచ్ నుంచి విశ్రాంతి కల్పిచాం.'అని సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. మరోవైపు టాస్ గెలిస్తే తాము కూడా బౌలింగ్ చేయాలనుకున్నామని న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ అన్నాడు. 'మేం కూడా ముందుగా బౌలింగ్ చేయాలనుకున్నాం. మైదానంలో అప్పుడే మంచు కురుస్తుంది. పరిస్థితి మాకేమి అంత అనుకూలంగా మారుతుందని నేను అనుకోవడం లేదు. స్వదేశీ పరిస్థితుల్లో ఇలాంటి నాణ్యమైన జట్టుతో ఆడుతున్నప్పుడు, ప్రతీసారి ఎంతో కొంత నేర్చుకోవాల్సి ఉంటుంది. మేం కూడా నేర్చుకున్నాం. ముఖ్యంగా భారత బ్యాటర్లు ఇన్నింగ్స్ మొత్తం బ్యాటింగ్‌తో విరుచుకుపడ్డారు. బౌలింగ్‌లో మేం ఏం చేయాలో ఇప్పుడు మాకు అర్థమైంది. మా ప్రణాళికల విషయంలో మేం మరింత స్పష్టంగా ఉండి, వారిని కట్టడి చేయడానికి ప్రయత్నించాలి. మా జట్టులో మూడు మార్పులు జరిగాయి. రాబర్ట్‌సన్ స్థానంలో సీఫెర్ట్, క్రిస్టియన్ క్లార్క్ స్థానంలో జక్ ఫోల్క్స్, జేమీసన్ స్థానంలో మాట్ హెన్రీ జట్టులోకి వచ్చారు.'అని మిచెల్ సాంట్నర్ చెప్పుకొచ్చాడు.

# రంజీ ట్రోఫీలో సర్ఫరాజ్ ఖాన్ ఐదో డబుల్ సెంచరీ !



ముంబై స్టార్ బ్యాట్స్‌మన్ సర్ఫరాజ్ ఖాన్ మరోసారి భారత దేశీయ క్రికెట్‌లో అద్భుతమైన బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. స్థిరమైన బ్యాటింగ్‌తో నమ్ముకున్న జట్టు విశ్వాసాన్ని నిలబెట్టాడు. 2025-26 రంజీ ట్రోఫీ ఆరో రౌండ్‌లో హైదరాబాద్‌పై జరిగిన మ్యాచ్‌లో డబుల్ సెంబచరీతో దుమ్మురేపాడు. తన ఆట తీరుతో ముంబైని పటిష్ట స్థితిలో ఉంచాడు. రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ముంబై జట్టు పేలవమైన ఆరంభాన్ని పొందింది. జట్టు 82 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది, ఒత్తిడి స్పష్టంగా ఉంది. ఆ సమయంలో, సర్ఫరాజ్ ఖాన్ బ్యాటింగ్‌కు వచ్చాడు. అతను మొదట తనను తాను సంయమనంతో ఉంచుకున్నాడు, తరువాత తన సహజ దూకుడు ఆటతో పరుగులు సాధించడం ప్రారంభించాడు. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి సర్ఫరాజ్ 142 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రెండో రోజు కూడా అతని బ్యాటింగ్ అదే ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించింది. అతను కేవలం 206 బంతుల్లోనే తన డబుల్ సెంచరీని చేరుకున్నాడు. చివరికి అవుట్ అయ్యే ముందు, సర్ఫరాజ్ 219 బంతుల్లో 19 ఫోర్లు, 9 సిక్సర్లతో సహా 227 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. సర్ఫరాజ్ ఔటైన తర్వాతే హైదరాబాద్ బౌలర్లకు కొంత ఊరట లభించింది. ఈ ఇన్నింగ్స్‌తో ముంబై జట్టు 560 పరుగులు చేసింది. హైదరాబాద్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన భారత ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌కు ఈ మ్యాచ్ అంతగా మంచిది కాదు. ఈ మ్యాచ్‌లో అతను కేవలం ఒక వికెట్ మాత్రమే తీసుకున్నాడు. దీనితో, సర్ఫరాజ్ ఖాన్ ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో ఐదు డబుల్ సెంచరీలు సాధించాడు. ఈ గణాంకాలు దేశీయ క్రికెట్‌లో అతని స్టామినాను ప్రతిబింబిస్తాయి. ప్రస్తుత రంజీ సీజన్‌లో కూడా అతను అద్భుతంగా రాణించాడు.

# బుమ్రా గాయంపై ఊహాగానాలు!

భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న టీ20 సిరీస్‌లోని రెండో మ్యాచ్ రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతోంది. ఈ మ్యాచ్ కోసం భారత ప్లేయింగ్ ఎలెవన్‌లో జస్ప్రీత్ బుమ్రాను తొలగించారు. అతని స్థానంలో హర్షిత్ రాణాకు అవకాశం ఇచ్చారు. బుమ్రాను తప్పించడంతో, 2026 టీ20 ప్రపంచ కప్‌కు ముందు భారత దిగ్గజ ఫాస్ట్ బౌలర్ గాయపడ్డాడా అని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. గత బుధవారం నాగ్‌పూర్‌లో జరిగిన సిరీస్‌లోని మొదటి టీ20 లో బుమ్రా భారత ప్లేయింగ్ చీఎలో భాగమవడం గమనించదగ్గ విషయం. అయితే, ఆ మ్యాచ్‌లో అతనికి వికెట్ దక్కలేదు. అతను తన పూర్తి నాలుగు ఓవర్లు కూడా బౌలింగ్ చేయలేదు. అతను మూడు ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు, ఇది అతని గాయం గురించి ప్రశ్నలను లేవనెత్తింది. రాయ్‌పూర్‌లో టాస్ తర్వాత, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బుమ్రాకు విశ్రాంతి ఇచ్చామని, ప్లేయింగ్ 11లో లేడని ప్రకటించాడు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను పరిగణనలోకి తీసుకుంటే, బుమ్రాకు విశ్రాంతి ఇచ్చారు. అతను టీ20 ప్రపంచ కప్‌లో భారతదేశానికి కీలక ఆటగాడిగా ఉంటాడు. హర్షిత్ రాణాతోపాటు, స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ కూడా ప్లేయింగ్ ఎలెవన్ లోకి తిరిగి వచ్చాడు.

మొదటి టీ20లో గాయ పడి మైదానం నుంచి నిష్క్రమించిన అక్షర్ పటేల్ స్థానంలో కుల్దీప్ వచ్చాడు.

ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో టీం ఇండి యా 48 పరుగుల తేడాతో ఘన విజయం సాధించడం గమనిం చదగ్గ విషయం. మొదట బ్యాటింగ్ చేసిన టీం ఇండి యా 20 ఓవర్లలో 7 వికెట్లకు 238 పరుగులు చేసింది.

ఇది టీ20ల్లో న్యూజిలాండ్‌పై భారత్ సాధించిన అత్యధిక స్కోరు. దీనికి ప్రతిస్పందనగా, కివీస్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 190 పరుగులు మాత్రమే చేయగలిగింది.

తద్వారా, మెన్ ఇన్ బ్లూ జట్టు తొలి టీ20ని గెలుచుకుని సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది.

# ఏకంగా 9 గంటల పాటు డబ్బింగ్ చెప్పిన కీర్తి సురేశ్



జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ నటి కీర్తి సురేశ్ తన డెడికేషన్‌తో మరోసారి అభిమానులను ఆకట్టుకుంది. తాజాగా ఒక సినిమా కోసం ఏకంగా 9 గంటల పాటు డబ్బింగ్ చెప్పినట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. డబ్బింగ్ స్టూడియోలో కాస్త అలసిపోయినట్లుగా ఉన్న ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పంచుకుంటూ.. “9 గంటల డబ్బింగ్ తర్వాత నా పరిస్థితి ఇది“ అని పేర్కొంది. ఈ పోస్ట్ ఆమె పని పట్ల చూపే నిబద్ధతను తెలియజేస్తోంది.తన పాత్రలకు తానే సొంతంగా డబ్బింగ్ చెప్పుకోవడం కీర్తి సురేశ్ ప్రత్యేకత. ‘మహానటి’ చిత్రంలో సావిత్రి పాత్రకు తమిళం, తెలుగు భాషల్లో ఆమె చెప్పిన డబ్బింగ్ సినిమాకు ప్రాణం పోసి, జాతీయ అవార్డును సాధించిపెట్టింది. ఇటీవల వచ్చిన ‘కల్కి 2898 ఏడీ’లో ‘బుజ్జి’ అనే ఏఐ క్యారెక్టర్‌కు ఏకంగా 5 భాషల్లో వాయిస్ అందించి తన విలక్షణతను చాటుకుంది. ఆమె వాయిస్ మాడ్యులేషన్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.ప్రస్తుతం కీర్తి సురేశ్ చేతిలో పలు భాషల్లో భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. తెలుగులో విజయ్ దేవరకొండ సరసన ‘రౌడీ జనార్ధన’ చిత్రంలో నటిస్తోంది. తమిళంలో ఓ సినిమాలో లాయర్ పాత్ర పోషిస్తుండగా, హిందీలో ‘అక్కా‘ అనే రివెంజ్ థ్రిల్లర్ సిరీస్‌లో కనిపించనుంది.ఇక మలయాళంలో నటిస్తున్న ‘తొట్టం’ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇది యాక్షన్ అడ్వెంచర్‌గా తెరకెక్కుతుండగా, ఇందులో కీర్తి మునుపెన్నడూ చూడని యాక్షన్ అవతార్‌లో కనిపించనుందని సమాచారం. ‘ది రైడ్’ వంటి అంతర్జాతీయ యాక్షన్ చిత్రాలకు పనిచేసిన వీ యాక్షన్ డిజైన్ టీమ్ ఈ చిత్రానికి స్టంట్స్ అందిస్తుండటం విశేషం. ‘యానిమల్’ ఫేమ్ హర్షవర్ధన్ రామేశ్వర్ దీనికి సంగీతం సమకూరుస్తున్నారు.



# లోకేశ్ కు ఎన్టీఆర్ విషెస్

టీడీపీ జనరల్ సెక్రటరీ, మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ఆయనకు సినీ, రాజకీయ ప్రముఖుల నుంచి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. లోకేశ్ బావ, సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ కూడా బర్త్ డే విషెస్ తెలిపారు. ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. “పుట్టిన రోజు శుభాకాంక్షలు నారా లోకేశ్. ఈ ఏడాది మీకు మరో అద్భుతమైన సంవత్సరం కావాలని ఆకాంక్షిస్తున్నా“ అని ట్వీట్ చేశారు.



## మెగా ఫ్యాన్స్‌కు ట్రీట్..

# ‘శశిరేఖ‘ వీడియో సాంగ్

మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటించిన బ్లాక్‌బస్టర్ చిత్రం ‘మన శంకరవరప్రసాద్ గారు’ నుంచి ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ‘శశిరేఖ’ ఫుల్ వీడియో సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. సంక్రాంతికి వచ్చి బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించిన ఈ సినిమా నుంచి విడుదలైన ఈ మెలోడీ సాంగ్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.ఈ పాటలో మెగాస్టార్ చిరంజీవి, లేడీ సూపర్ స్టార్ నయనతార మధ్య కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం, అనంత శ్రీరామ్ రాసిన సాహిత్యం పాటకు ప్రాణం పోశాయి. భీమ్స్, మధుప్రియ ఆలపించిన ఈ గీతానికి భాను మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా ప్రదర్శితమవుతున్న నేపథ్యంలో ఈ ఫుల్ వీడియో సాంగ్ విడుదల మెగా అభిమానులకు మంచి ట్రీట్ అని చెప్పాలి.

# పెద్దిలో మృణాల్ స్పెషల్ సాంగ్

‘సీతా రామం‘ సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న నటి మృణాల్ ఠాకూర్, ఇప్పుడు ఓ భారీ చిత్రంలో ప్రత్యేక గీతంలో అలరించనున్నారనే వార్తలు ఫిల్మ్‌నగర్‌లో చక్కర్లు కొడుతున్నాయి. మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం ‘పెద్ది‘లో ఆమె ఓ ఐటెం సాంగ్‌లో నటించనున్నట్లు తెలుస్తోంది.

ఈ పాట కోసం చిత్ర నిర్మాతలు ఇప్పటికే మృణాల్‌ను సంప్రదించారని, ఇది ప్రతిష్ఠాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ కావడంతో ఆమె వెంటనే అంగీకరించినట్లు సమాచారం. ఈ ప్రత్యేక గీతాన్ని భారీ హంగులతో, అద్భుతమైన సెట్‌లో చిత్రీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పాట కోసం సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహమాన్ ఇప్పటికే ఓ హుషారైన ట్యూన్‌ను సిద్ధం చేశారని ఇండస్ట్రీ వర్గాలు చెప్పుకుంటున్నాయి.ఇటీవలి కాలంలో అగ్ర కథానాయికలు ప్రత్యేక గీతాల్లో నటించడం ఒక ట్రెండ్‌గా మారింది. తక్కువ రోజుల కాల్షీట్లకు భారీ పారితోషికం లభించడంతో పాటు, యువతలో ఇలాంటి పాటలకు ఉన్న క్రేజ్ దృష్ట్యా స్టార్ హీరోయిన్లు ఐటెం సాంగ్స్‌కు ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం మృణాల్ హిందీ, తెలుగు భాషల్లో పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. అల్లు అర్జున్-అట్లీ కాంబినేషన్‌లో రానున్న పాన్ వరల్డ్ చిత్రంలో కూడా ఆమె ఓ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే.






## ఎట్టకేలకు విడుదలవుతున్న

# అనుపమ పరమేశ్వరన్ ‘లాక్ డౌన్‘

యువ కథానాయిక అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన ఎమోషనల్ డ్రామా ‘లాక్‌డౌన్‘ విడుదలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఏఆర్ జీవా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం జనవరి 30న థియేటర్లలో విడుదల కానుందని నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు “ప్రతి విరామానికి ఒక అర్థం ఉంటుంది.. జనవరి 30న లాక్‌డౌన్ చిత్రం థియేటర్లలోకి వస్తోంది“ అంటూ చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది.వాస్తవానికి ఈ సినిమా గత ఏడాది డిసెంబర్ 5నే విడుదల కావాల్సి ఉండగా, చెన్నైతో పాటు తమిళనాడులోని పలు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలు, ‘దిత్వా‘ తుపాను ప్రభావం కారణంగా వాయిదా పడింది. ఆ తర్వాత డిసెంబర్ 12న విడుదల చేయాలని భావించినప్పటికీ, అనివార్య కారణాల వల్ల అది కూడా సాధ్యపడలేదు. ప్రేక్షకుల భద్రత తమకు ముఖ్యమని పేర్కొంటూ అప్పట్లో లైకా సంస్థ సినిమాను వాయిదా వేసింది. ప్రస్తుతం పరిస్థితులు అనుకూలించడంతో ఈ నెలాఖరున సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంలో అనుపమ ‘అనిత‘ అనే పాత్రలో కనిపిస్తుంది. కరోనా లాక్‌డౌన్ సమయంలో ఇంట్లో ఇబ్బందులు పడుతూ, బయట అప్పుల కోసం ప్రయత్నించే ఓ యువతి కథగా ట్రైలర్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. చార్లీ, నిరోషా, లివింగ్‌స్టన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఎన్ఆర్ రఘునందన్, సిద్ధార్థ్ విపిన్ సంగీతం అందించగా, ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు ఇప్పటికే ‘యూ/ఏ‘ సర్టిఫికెట్ జారీ చేసింది. లేడీ ఓరియెంటెడ్ కథాంశంతో వస్తున్న ఈ చిత్రంపై మంచి అంచనాలు నెలకొన్నాయి.

# మార్చి తొలి వారం నుంచి రెగ్యులర్ షూటింగ్ ?



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్ర పాలనా వ్యవహారాల్లో బిజీగా ఉంటూనే... తన సినీ ప్రయాణాన్ని కూడా కొనసాగిస్తున్నారు. ‘ఓజీ’ సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న పవర్ స్టార్ ప్రస్తుతం హరీశ్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ‘ఉస్తాద్ భగత్ సింగ్’ చిత్రంలో బిజీగా ఉన్నారు. ఈ సినిమాను సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.ఈ సినిమా తర్వాత పవన్ కల్యాణ్ దర్శకుడు సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో మరో భారీ ప్రాజెక్ట్ లైనప్‌లో ఉంది. ఈ చిత్రాన్ని ‘జైత్ర రామ మూవీస్’ బ్యానర్‌పై రామ్ తాళ్లూరి నిర్మిస్తుండగా, వక్కంతం వంశీ కథను అందిస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌పై పవన్ ఫ్యాన్స్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన అప్డేట్ సినీ వర్గాల్లో జోరుగా ప్రచారం అవుతోంది. మార్చి తొలి వారం నుంచే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ను ప్రారంభించేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారనే టాక్ వినిపిస్తోంది. అయితే, దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com